## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:297 | శుక్రవారం మే 29, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ఎన్టీఆర్ అంటే పేదలకు భరోసా..

# రైతుకు నేస్తం





**ఎన్టీఆర్‌కు భారతరత్న పురస్కారం ఇవ్వాలి**

**యువతను రాజకీయాల్లో ప్రోత్సహించిన మహోన్నతుడు**

**మహానాడు తీర్మానంలో చంద్రబాబు డిమాండ్**

మాజీ సీఎం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు తెలుగుజాతి సెంటిమెంట్ అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కేంద్రప్రభుత్వాన్ని అడుగుతానని పేర్కొన్నారు. గురువారం రెండోరోజు మంగళగిరిలో జరుగుతున్న మహానాడు వేడుకలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, టీడీపీ సీనియర్ నేతలు, మంత్రులు నివాళు లు అర్పించారు. 1,875 క్లస్టర్ల నుంచి మహానాడుకు టీడీపీ నేతలు, శ్రేణులు భారీగా హాజరయ్యారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని మహానాడులో ఆయనకు నివాళి అర్పించే తీర్మానంపై సీఎం ప్రసంగించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని మహానాడులో ప్రతిపాదించారు. దేశ అత్యున్నత పౌర పురస్కారంతో ఎన్టీఆర్‌ను సత్కరించాలని సీఎం చంద్రబాబు కోరారు. ని చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ పాలన రైతులకు అండ, మహిళలకు భరోసా, కార్మికులకు అభయం.. యువతకు దిక్సూచి అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 1983లో రాజకీయాల్లో యువతకు ఎన్టీఆర్ అవకాశాలు కల్పించారని ప్రస్తావించారు. పేజి 2లో ▶

# ఎన్టీఆర్‌ది

## చెరిగిపోని సంతకం

### ఎక్స్ వేదికగా చిరంజీవి నివాళి


2లో

## జగన్.. ఈసారి మీకు ఆ ఛాన్స్ ఇవ్వం:



2లో

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు



అంతర్జాతీయ మార్కెట్‌లో బులియన్ ధరలు పడిపోవడం, డాలర్ బలపడటం వంటి కారణాలతో భారత మార్కెట్‌లో పసిడి ధరలు దిగివచ్చాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గుముఖం పడుతున్నట్టు వార్తలు వస్తున్న నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఈక్విటీ మార్కెట్లు, కరెన్సీ మార్కెట్లు పుంజుకుంటున్నాయి. దీంతో బంగారం, వెండి ధరలు దిగి వచ్చాయి. పేజి 2లో ▶



## పార్టీలో మహిళా నాయకత్వానికి ప్రోత్సాహం

**పార్టీలో ఎప్పటికప్పుడు సంస్కరణలకు శ్రీకారం**


**11లక్షల మంది మహానాడు కోసం రిజిస్టర్ చేశారు**

**మహానాడులో ఇష్టాగోష్టిగా మాట్లాడిన లోకేశ్**

11 లక్షల మంది పార్టీ క్యాడర్ హాజరై.. మహానాడు మరో సంచలన రికార్డు నమోదు చేసుకుందని టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ అటెండెన్స్‌లో వారంతా నమోదు చేయించుకున్నారని వివరించారు. గురువారం మహానాడులో మంత్రి లోకేశ్ ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్రంలోని నియోజకవర్గాల్లో ఇప్పటి నుంచే మహిళా నాయకత్వాన్ని తయారు చేస్తామన్నారు. పార్టీలో ఎప్పటికప్పుడు సంస్కరణలు తీసుకురావాల్సి ఉందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ కాలం నుంచి పార్టీలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. పదవీకాల పరిమితిని తీసుకు వచ్చింది తామేనని ఈ సందర్భంగా నారా లోకేశ్ గుర్తు చేశారు. ఎన్నికల గురించి కాదు.. సిద్ధాంతపరంగా తాము సంస్కరణలు తీసుకువస్తున్నామని చెప్పారు. గత మహానాడులో తాను ఆరు శాసనాలు గురించి చెప్పానని ఈ సందర్భంగా నారా లోకేశ్ గుర్తు చేశారు. ఇప్పుడు 'నా తెలుగుదేశం.. నా బాధ్యత' అని నిర్ణయం తీసుకున్నామన్నారు. పేజి 2లో ▶

## మద్యం కుంభకోణం కేసు..

### కొనసాగుతున్న విజయసాయిరెడ్డి విచారణ



హైదరాబాద్: వైకాపా హయాంలో జరిగిన ఏపీ మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఈడీ విచారణ కొనసాగుతోంది. బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయంలో ఐదు గంటలుగా అధికారులు ఆయన్ను విచారిస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే విజయసాయిరెడ్డి రెండుసార్లు విచారణకు హాజరయ్యారు. కుంభకోణానికి సంబంధించి జరిగిన విధాన నిర్ణయాలు, రహస్య ఆర్థిక లావాదేవీలపై ఆయన్ను ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. బ్యాంకు లావాదేవీలు, విజయసాయి అందించిన వివరాలపై అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది.

# దేశానికి ఆదర్శంగా ఫ్యూచర్ సిటీ


2లో..

**నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రులు భవిష్యత్ అవసరాల దృష్ట్యా నగర నిర్మాణం మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబుల వెల్లడి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా రూపుదిద్దుకుంటోందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గురువారం ఫ్యూచర్ సిటీలో నిర్మాణంలో ఉన్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయ భవనం, స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఫ్యూచర్ సిటీని అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తోందన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సవాల్‌కు కట్టుబడండి

**డబ్బా ఇళ్లు కాదు..డబుల్ ఇళ్లు కట్టిన ఘనత మాది**

**పొంగులేటి సవావల్‌పై కెటిఆర్ ప్రతిసవాల్**



2లో..

# సంపాదకీయం

## సంక్షోభం కాదు, ఇది 'సువర్ణా'వకాశం!

ఇరాన్ యుద్ధం మహా అయితే కొన్ని వారాలపాటు జరుగుతుందని అనుకున్నాం. కానీ శాశ్వత పరిష్కారం కనుచూపులో కన్పించటం లేదు. ఈ విపత్కర పరిస్థితుల్లో మధ్యకాలిక, దీర్ఘకాల నియంత్రణ చర్యలపై దృష్టి సారించాలి. ఈ సంక్షోభం, రవాణాకు అంతరాయం ఇంకొన్ని వారాలు, నెలలు కొనసాగవచ్చు. భవిష్యత్తులో ఇలాంటి అంతరాయాలు మరిన్ని తలెత్తే అవకాశముంది. వాటికీ సిద్ధం కావాలి.

మన తక్షణ సమస్య-- 2027 ఆర్థిక సంవత్సరానికి భారీ విదేశీ వాణిజ్య లోటును ఎదుర్కోవటం. ఇప్పటికే విదేశీ ద్రవ్య నిల్వలు హరించుకుపోతున్నాయి. చమురు, గ్యాస్ దిగుమతుల ఖర్చే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 230 బిలియన్ డాలర్ల దాకా అయ్యే అవకాశముంది. దీంతోపాటు, బంగారం పట్ల మోజు.. ఫారెక్స్ నిల్వల్ని ఖాళీ చేస్తోంది. గత మూడేళ్లలో 2,273 మెట్రిక్ టన్నుల పసిడిని దిగుమతి చేసుకున్నాం. ఇది ప్రపంచం మొత్తం బంగారం ఉత్పత్తిలో 25శాతం. ప్రస్తుత పసిడి ధరల ప్రకారం, గత మూడేళ్ల దిగుమతుల విలువ 336 బిలియన్ డాలర్లు.

'సంక్షోభం-- వృధా చేసుకోకూడని గొప్ప అవకాశం' అంటారు ఆర్థిక శాస్త్ర నోబెల్ గ్రహీత పాల్ రోమర్. ప్రస్తుత సంక్షోభాన్ని మనం అవకాశంగా మలచుకోవాలి. ఈ నేపథ్యంలో.. బంగారం విషయంలో అందరికీ లాభదాయకమైన పరిష్కారాన్ని ప్రతిపాదిస్తున్నాను. భారత్‌లో బంగారం ఉత్పత్తి నామమాత్రంగానీ.. దిగుమతులు, నిల్వలు మాత్రం ప్రపంచంలోనే అత్యధికం. ఇందులో చాలావరకు ప్రయివేటు వ్యక్తుల వద్ద ఉన్నాయి.రోమన్ సామ్రాజ్యం కాలం నుంచి ఈ సంస్కృతి మన సమాజంలో భాగమైంది. మన దేశం విలాస సరుకుల్ని రోమ్‌కి భారీగా ఎగుమతి చేసేది. సుగంధ ద్రవ్యాలు, ముత్యాలు, ఏనుగు దంతాలు, నాజూకు వస్త్రాలు వంటివి. రుతుపవన ఆధారిత వాణిజ్య మార్గాలను ఇందుకు వినియోగించుకునేది. ఈ ఎగుమతుల నుంచి మనకు భారీ వాణిజ్య మిగులు లభించేది. ప్రతిగా బంగారం, వెండి, వజ్రవైఢూర్యాలు వంటివి పెద్దమొత్తంలో భారత్ దిగుమతి చేసుకునేది. ఈ వాణిజ్యంపై రోమ్‌లో ఆనాటి సుప్రసిద్ధ రచయిత, సేనానాయకుడు ప్లైనీ ది ఎల్డర్ (క్రీ.పూ 23--79) పెద్ద ఫిర్యాదే చేశారు. రోమన్లకు విలాస వస్తువుల పట్ల మోజును ఆసరాగా చేసుకుని రోమ్ సామ్రాజ్యం నుంచి ఇండియా ప్రతి సంవత్సరం 100 మిలియన్ రోమన్ సిక్కాల (సెస్టర్లు అనే నాణేలు)ను కొల్లగొడుతోందని ఆక్షేపించారు. అలా దిగుమతులు మొదలైన కాలం నుంచి.. బంగారాన్ని దాచుకోవటం భారతీయ కుటుంబాలు, మత సంస్థలకు ఆనవాయితీగా మారింది. భారతీయుల వద్ద ఇప్పటికి 35--40వేల మెట్రిక్ టన్నుల పసిడి ఉందని అంచనా. మానవ జాతి చరిత్రలో వెలికితీసిన మొత్తం బంగారంలో ఇది సుమారు 20శాతం. భారత్‌లో ఉన్న ఈ మొత్తం బంగారం విలువ ప్రస్తుత ధరల ప్రకారం 5 ట్రిలియన్ డాలర్లు.

మన సాంస్కృతిక పరంపరలో బంగారు నగలు భాగమైనా, ఆ పసిడి మన దేశంలో నగల తయారీకి ఉపయోగపడటం లేదు. దీంతో విదేశాల నుంచి ఏటా భారీ మొత్తాల్లో దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. పోనీ, డబ్బు రూపంలోకి మార్చి సమాజానికో, కుటుంబానికో అభివృద్ధి అవసరాలకు ఉపయోగపడే పెట్టుబడిగా మార్చుకోగలుగుతున్నామా అంటే-- అదీ లేదు. 98శాతం బంగారం ప్రజల వద్ద ఇళ్లలోనో, లాకర్లలోనో నిరుపయోగంగా ఉంది. రిజర్వు బ్యాంక్ వద్ద 880 మెట్రిక్ టన్నుల వరకు నిల్వలు ఉంటాయేమో.

2015లో ప్రవేశపెట్టిన గోల్డ్ మానిటైజేషన్ పథకం (జీఎంఎస్) కేవలం 37.81 మెట్రిక్ టన్నుల పసిడిని ఉత్పాదక అవసరాలకు మళ్లించింది. అదే ఏడాది తీసుకొచ్చిన సావరిన్ గోల్డ్ బాండ్ (ఎస్‌జీబీ) రూ.72,000 కోట్లను మాత్రమే బాండ్లుగా మార్చగలిగింది. సభ్యుల పెట్టుబడి బాండ్ల ద్వారా పోగైన మొత్తం బంగారం సుమారు 147 మెట్రిక్ టన్నులు. ఇప్పుడు బంగారం ధర చుక్కలు తాకటంతో.. ప్రభుత్వ ఖజానాపై ఆ మేరకు భారం పడుతుంది. ఎస్‌జీబీ హామీల్ని నెరవేర్చటానికి అంచనాలకు మించి ఎక్కువ మొత్తాల్ని నష్టపోవాల్సి ఉంటుంది. ఇంత సంక్షోభంలోనూ ఖరీదైన దిగుమతుల అవసరం లేకుండా, దేశీయ అవసరాలకు మన వద్దే నిరుపయోగంగా నిల్వవుంచిన బంగారాన్ని వినియోగించలేమా? దేశంలో మౌలిక వసతులను, మన ఉత్పాదక శక్తిని పెంచే ప్రయివేటు ప్రాజెక్టులకు అవసరమైన నిధులను సమకూర్చుకోవటం కోసం భారీ బంగారం నిల్వల రూపంలో నిరుపయోగంగా ఉన్న ఈ పెట్టుబడిని ఉపయోగించలేమా?ఎస్‌జీబీలో రిస్క్ ఉన్నమాట వాస్తవం. బాండ్ కొనుగోలుదారులు నగదు చెల్లించి, వర్చువల్ (ఆన్‌లైన్) బంగారాన్ని కొనుగోలు చేస్తారు. బాండ్ విలువ మేరకు వడ్డీ అందుకుంటారు. గడువుతీరే సమయానికి బంగారానికి మార్కెట్‌లో ఎంత విలువ ఉంటే అంత మొత్తాన్నీ పొందే గ్యారంటీ ఉంటుంది. బాండ్‌ల ద్వారా కొనుగోలు చేసిన 147 మెట్రిక్ టన్నుల బంగారానికి ఇప్పటి మార్కెట్ రేటును చెల్లించాలంటే.. ప్రభుత్వం రూ.1,00,000 కోట్లు నష్టపోతుంది.కానీ, జీఎంఎస్ భిన్నమైనది. సరైనరీతిలో మెరుగుపరిస్తే జీఎంఎస్‌లో ప్రజలకు, ప్రభుత్వ ఖజానాకూ మంచి లాభావకాశాలున్నాయి. జీఎంఎస్‌లో తమ బంగారాన్ని యథాతథంగా (భౌతిక వస్తురూపంలో) ప్రజలు బ్యాంకులో డిపాజిట్ చేస్తారు. సురక్షితమైన వడ్డీ ఖాతాను ప్రారంభిస్తారు. ఏటా కొద్దిమొత్తం వడ్డీని ఆర్జిస్తారు. గడువు తీరాక, డిపాజిటర్‌కి బంగారాన్ని డబ్బు రూపంలోనో బంగారు కడ్డీలు, నాణేల రూపంలోనో వడ్డీతో సహా చెల్లిస్తారు. ఇందులో బ్యాంకులకు రిస్క్ చాలా తక్కువ. డిపాజిట్ చేసిన బంగారాన్ని కొంతమేర డిమాండ్‌ను బట్టి దేశీయ మార్కెట్‌కి మళ్లించవచ్చు. దీనివల్ల పసుపు లోహాన్ని దిగుమతి చేసుకోవాల్సిన అవసరం ఉండదు. విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని కోల్పోనక్కర్లేదు. ఈ పథకాన్ని గనక సులభతరం చేసి, డిపాజిట్‌దార్లకు తేలిగ్గా ఉండేలా ప్రక్రియను మారిస్తే.. బంగారాన్ని గణనీయ మొత్తంలో బ్యాంకులు ఆకర్షిస్తాయి.

ప్రయివేటు పౌరులను, కుటుంబాలను దొంగ--పోలీస్ తరహా ప్రశ్నలు అడగకుండా; ఇళ్లలోని బంగారాన్ని వెల్లడించినందుకు పన్నులు విధించకుండా ఉంటేనే అది సాధ్యమవుతుంది. సంఘటిత నేర ముఠాలు అవినీతి సొమ్మును చెలామణిలోకి తెచ్చుకోకుండా జీఎంఎస్‌లో తగిన జాగ్రత్తలని తీసుకోవాలి.

సరైన రీతిలో రూపకల్పన, అమలు చేస్తే.. ఇది మంచి ఫలితాలనిచ్చే అవకాశముంది. లావాదేవీలు సాధారణ బ్యాంకింగ్ కలాపాల్లా జరుగుతాయి. వ్యక్తులు, కుటుంబాలు తాము పొదుపు చేసుకున్న డబ్బుని బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తుంటాయి. అవసరం ఉన్నవారికి బ్యాంకులు ఆ డబ్బును రుణంగా వడ్డీకి ఇస్తాయి. డిపాజిట్ చేసిన వారు వడ్డీ పొందుతారు. అవసరమైనప్పుడు డిపాజిట్‌ను ఉపసంహరించుకుంటారు. బంగారాన్ని కూడా మనం అదే రీతిలో చెలామణి చేయవచ్చు. దీనివల్ల పసిడి దిగుమతి భారీగా తగ్గుతుంది. అంతకంటే ముఖ్యం, ఇతర దేశాలనో, ద్రవ్య సంస్థలనో దేబిరించాల్సిన అవసరం లేకుండా.. బంగారం రూపంలో నిరుపయోగంగా ఉన్న అపార పెట్టుబడిని వినియోగంలోకి తేవచ్చు. అభివృద్ధి, ఆర్థిక ప్రగతికి అవసరమైన పెట్టుబడికి వినియోగించవచ్చు. డిపాజిట్ రూపంలోని బంగారాన్ని క్రమంగా దేశ వినియోగ అవసరాలకు మళ్లిస్తారు. ఒక దశాబ్దకాలం గడిచేసరికి, మన ఆర్థిక వ్యవస్థ ఇంకా పరిణతి చెందుతుంది. హరిత సాంకేతికతలు విస్తరిస్తాయి. ఇంధన దిగుమతుల మీద మనం ఆధారపడటమూ తగ్గుతుంది. ఎగుమతులు పెరిగి వాణిజ్య మిగులు ఏర్పడుతుంది. అవసరమనుకుంటే, అప్పుడు అడపాదడపా కొంత బంగారం దిగుమతి మొదలుపెట్టవచ్చు. ఇప్పుడు ఓ పదేళ్ల పాటు పసిడి దిగుమతులకు విరామం అవసరం.'భారతదేశం ఓడిపోతే గెలిచేదెవరు? భారత్ గెలిస్తే ఓడిపోయేదెవరు? అని ప్రధాని నెహ్రూ అన్నారు. ఇప్పుడు దేశం కోసం ఈ లక్ష్యాల్ని నెరవేర్చే సంకల్పాన్ని... ఆర్థిక, బ్యాంకింగ్, పన్నుల, బంగారం, వాణిజ్య రంగాలలో నిపుణులు, ఆభరణాల తయారీదారులు ప్రదర్శించాలి. కలసి కూర్చుని చర్చించాలి. చాలా జాగ్రత్తగా ఆలోచించి ఆకర్షణీయ పథకానికి రూపకల్పన చేయాలి. ఒక అభివృద్ధి చెందిన దేశమవటానికి గొప్ప అవకాశం అందుబాటులోకి వచ్చిన తరుణంలో...భారీ పెట్టుబడిని నిరుపయోగకరంగా దాచిపెట్టటం, బంగారం పట్ల అంతులేని మోజును ప్రదర్శించటం, పెట్టుబడి అవసరం విపరీతంగా ఉన్న సమయంలో 5 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడిని బంగారం రూపంలో నిరుపయోగకరంగా వదిలేయడం తెలివైన పంథా కాదు.

## పార్టీలో మహిళా నాయకత్వానికి ప్రోత్సాహం

మొదటిపేజీ తరువాయి

ఎవరైనా తన ప్రసంగం ముందు నా తెలుగుదేశం.. నా బాధ్యత అని చెప్పాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. ఆలోచించి అందుకు అనుగుణంగా తాము ముందుకు వెళ్లాల్సిఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌లాగా తాము ఏకపక్షంగా ఏకగ్రీవాలు చేసుకోమని చెప్పారు. తాము ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరిస్తామన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో స్థానిక ఎన్నికలలో నామినేషన్ల పేపర్లు లాక్కుని ఎలా వ్యవహరించారనేది అందరం చూశామన్నారు. అందుకనే ఆయన ఏకగ్రీవాలు చేస్తే ఊరుకోమన్నారని చెబుతున్నారని తెలిపారు. నాడు ఆయన చేశాడు కాబట్టే నేడు భయపడుతున్నారంటూ జగన్ వైఖరిని ఈ సందర్భంగా లోకేశ్ ఎండగట్టారు. డీఎస్సీ పరీక్షలు, నియామకాలు పూర్తయిన ఆరు నెలలు తర్వాత అందులో అక్రమాలు జరిగాయని జగన్ ఆరోపించడం ఏమిటని నారా లోకేశ్ సందేహం వ్యక్తం చేశారు. ఆయనకు ఇప్పుడు ట్యూబ్ లైట్ వెలిగినట్లుందంటూ వ్యంగ్యంగా అన్నారు. అప్పట్లోనే కోర్టులో డీఎస్సీపై జగన్ ఎన్నో కేసులు వేయించారని గుర్తు చేశారు. అన్ని పిటిషన్లను కోర్టు కొట్టివేసిందని.. కానీ మమ్మల్ని ఎక్కడా తప్పు పట్టలేదని నారా లోకేశ్ వివరించారు. ఈ అంశంపై దమ్ముంటే చర్చకు రావాలని జగన్‌కు తాను సవాల్ విసిరానని లోకేశ్ గుర్తు చేశారు. దీనిపై జగన్ స్పందిస్తే బాగుంటుందన్నారు. ఒక్క టీచర్ కానీ.. అధికారి కానీ డీఎస్సీపై ఫిర్యాదు చేయలేదని పేర్కొన్నారు. డీఎస్సీపై నాకు కానీ, ఏ అధికారికి గానీ ఒక్క రూపాయి అయినా ఇచ్చినట్లు నిరూపించాలని జగన్ పార్టీలోని నేతలను ఈ సందర్భంగా లోకేశ్ డిమాండ్ చేశారు. లెవన్ టీమ్ కెప్టెన్‌కు దమ్ముంటే నిరూపించాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు లోకేశ్ సూటిగా సవాల్ విసిరారు. జగన్.. ఆయన కుటుంబ చరిత్రను తవ్వి తీయించారన్నారు. రాజారెడ్డి చేసిన అరాచకాలు, బెరైటీస్ గనుల కోసం వాళ్లు ఎంతమందిని హత్య చేశారనేది జనానికి తెలియచేసిన ఘనత వైఎస్ జగన్‌దేనని ఈ సందర్భంగా నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. తాను వైఎస్ జగన్ కాదని.. ఆయన లాగా తన వద్ద గొడ్డలి లేదంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎంను ఉద్దేశించి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## దేశానికి ఆదర్శంగా ఫ్యూచర్ సిటీ

మొదటిపేజీ తరువాయి

విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు కేంద్రంగా స్కిల్ యూనివర్సిటీ నిలవబోతోందని చెప్పారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయం ద్వారా నగర అభివృద్ధి పనులకు మరింత వేగం చేకూరుతుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్కిల్ యూనివర్సిటీ శాశ్వత క్యాంపస్ పనులను తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు మంత్రులు ఆదేశాలు జారీ చేశారు. ఎఫ్‌సీడీఏ కార్యాలయం, స్కిల్ యూనివర్సిటీ పనులపై మార్గనిర్దేశర చేశారు. నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఆధునిక మౌలిక వసతులతో ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఫ్యూచర్ సిటీ దేశానికి తలమానికంగా నిలవడం ఖాయమని మంత్రులు స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల సవాల్‌కు కట్టుబడండి

సవాళ్లు చేయడం, పారిపోవడం కాంగ్రెస్ నేతలకు అలవాటేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదని.. డబుల్ బెడ్‌రూం ఇళ్లు లేని గ్రామాల్లో బీఆర్ఎస్ ఓట్లు అడగకూడదని ఇటీవల కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందించారు. ఆత్మగౌరవ గృహాలు కట్టిన ఆత్మగౌరవ పార్టీ మాది. స్వరాష్ట్రాన్ని సాధించాం.. స్వగృహ స్వప్నాలను సాకారం చేశాం. డబ్బా ఇళ్లు కాదు.. డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించాం. 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాకే ఓట్లు అడుగుతామని ఛాలెంజ్ చేసిన మంత్రికి మాట నిలబెట్టుకునే దమ్ముందా? శపథం చేయడం కాదు.. చేతనైతే చేసి చూపించాలి. 20 లక్షల గృహ ప్రవేశాలు చేయించాకే.. ఓట్లు అడుగుతాం అనే సవాల్‌కు కట్టుబడి ఉండాలి. హైదరాబాద్ నగరంలో లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించిన ఘనత మాది. రూ.70 వేలతో మేం అగ్గిపెట్టె ఇళ్లు కట్టలేదు. మేం కట్టిన ఒక్కో ఇల్లు.. 7 ఇందిరమ్మ ఇళ్లతో సమానం. వీకెండ్‌లో ప్రజలు ఇళ్లు కూల్చి వికృతానందం పొందుతున్నారు. రెండున్నరేళ్లలో నగరంలో కట్టిన ఇళ్లు ఎన్ని?పడగొట్టిన ఇళ్లు ఎన్ని?.. దీనిపై శ్వేతపత్రం ప్రకటించే ధైర్యం ఉందా? మీరెన్ని ప్రగల్భాలు పలికినా, డైవర్షన్ డ్రామాలు ఆడినా 420 హామీల ఎన్నికల మోసాన్ని ఎండగట్టకుండా వదిలిపెట్టం' అని కేటీఆర్ పేర్కొన్నారు.

## పూర్తి కావచ్చిన కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్

### ఇంటర్ సిటీ రైళ్ల తయారీ ఇక్కడే: అశ్వినీ వైష్ణవ్



కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్ పూర్తి కావొచ్చిందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. త్వరలో అక్కడ ఇంటర్ సిటీ రైళ్ల తయారీ ప్రారంభమవుతుందని చెప్పారు. కాజీపేట రైల్వే తయారీ యూనిట్‌పై అశ్వినీ వైష్ణవ్ కీలక సమీక్ష నిర్వహించారు. రానున్న ఐదేళ్లలో ఈ యూనిట్ 200 ఇంటర్‌సిటీ రైళ్లను తయారు చేస్తుందన్నారు. వీటిని దేశవ్యాప్తంగా స్వల్ప దూర ప్రయాణాల కోసం వినియోగించనున్నట్లు రైల్వే మంత్రి తెలిపారు. కొత్తగా అందుబాటులోకి వచ్చే ఇంటర్ సిటీ రైళ్లు ఆటోమేటిక్ డోర్ క్లోజింగ్, మెరుగైన వెంటిలేషన్‌తో రూపొందుతాయి. ప్రతి రైలులో 20 కోచ్‌లు ఉంటాయి. వీటిలో సురక్షితమైన కోచ్ డిజైన్, ఆధునిక సౌకర్యాలు అమర్చుతాం. ఈ రైళ్లు గంటకు 130 కి.మీ వేగంతో ప్రయాణించేలా రూపొందిస్తాం. వీటిలో రీజనరేటివ్ బ్రేకింగ్ కూడా ఉంటుంది. రైలు బ్రేకులు వేసినప్పుడు అది విద్యుత్ జనరేటర్‌గా మారి, పునరుత్పత్తి అయిన విద్యుత్‌ను తిరిగి గ్రిడ్‌లోకి పంపే అధునాతన పరిజ్ఞానంతో తయారు చేస్తున్నాం అని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ అంటే పేదలకు భరోసా.. రైతుకు నేస్తం

మొదటిపేజీ తరువాయి

మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని.. భవిష్యత్తులో సమర్థ నాయకత్వం ఉండేలా భవిష్యత్తు కార్యాచరణ చేపడుతున్నామని అన్నారు. నిన్నటి మహానాడులో జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు లోకేశ్ ప్రతిపాదించిన 33 శాతం రిజర్వేషన్‌ను మనమే ప్రారంభిద్దామని తెలిపారు. 33 శాతం రిజర్వేషన్లను మహిళలకు కల్పించాలని కేంద్రాన్ని మరోమారు కోరదామని అన్నారు. తెలుగు వెలుగుగా నిలిచిన స్వర్గీయ ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలనేది మన అందరి డిమాండ్ అని చెప్పారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు ఎన్టీఆర్ అని వ్యాఖ్యానించారు. తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా నిలిచిపోయారని ఉద్ఘాటించారు. సామాన్యుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. ప్రజల మనస్సుల్లో చిరస్మరణీయ స్థానం సంపాదించారన్నారు. తెలుగు ప్రజల ఐక్యత కోసం పనిచేసిన మహోన్నత నేత ఎన్టీఆర్ అని ఉద్ఘాటించారు. భారత రాజకీయ చరిత్రలో ఆయన సేవలు విశిష్టం, అపూర్వమని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజల మనోభావాలను గుర్తించి ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలని మహానాడు ఏకగ్రీవంగా తీర్మానిస్తోందని తెలిపారు. ఇది మనందరి ఆకాంక్ష, ప్రతీ తెలుగువారి కోరిక అని చెప్పారు. దేశరాజకీయాల్లో పెనుమార్పులకు నాంది పలికిన మహోన్నత నాయకుడికి భారతరత్న ఇవ్వాలని కేంద్రప్రభుత్వాన్ని సీఎం చంద్రబాబు కోరారు.ఎన్టీఆర్ అంటే అన్నివర్గాలు ప్రేమించే నాయకుడని ప్రశంసించారు. సాధారణ ఉద్యోగిగా మొదలై, సినిమా స్టార్‌గా ఎదిగి, ప్రజల కోసం పార్టీ పెట్టి సీఎంగా ఎదగడం ఎన్టీఆర్‌కే సాధ్యమని కీర్తించారు. ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని ఎన్టీఆర్ ఎప్పుడూ వీడలేదని తెలిపారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అనేదే

ఎన్టీఆర్ సిద్ధాంతమని పేర్కొన్నారు. తెలుగు జాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా నిలిచిపోతారని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ జయంతి తెలుగువారందరికీ పండుగ రోజు అని తెలిపారు. సాధారణ ఉద్యోగిగా జీవితాన్ని ప్రారంభించి సినీ జీవితంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ఎదిగారని ప్రశంసించారు. ఎన్టీఆర్ మళ్లీ పుడితే తప్ప ఆయన క్రమశిక్షణ, ఆయన ఖ్యాతి మరెవరికీ సాధ్యం కాదని అన్నారు. ఆయన ఎక్కడ ఉన్నా తెలుగువారి ఆత్మగౌరవం కోసమే జీవించారని తెలిపారు. రైతుబిడ్డ నుంచి సినిమాల్లో శ్రీరామ, శ్రీకృష్ణ పాత్రల వరకూ, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా ఆయన చరిత్ర సృష్టించారని ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ పేరు తలుచుకుంటేనే పట్టుదల, ఆత్మవిశ్వాసం వస్తుందని చెప్పారు. ఆయన పేరు తలచుకుని సంకల్పం చేస్తే చాలు దానికి తిరుగు ఉండదన్నారు. దేశ రాజకీయాల్లో ఆయన లాంటి నాయకుడు మరొకరు లేరని.. ఆయన మొదట సబ్‌రిజిస్ట్రార్‌గా ఉద్యోగంలో చేరారని ప్రస్తావించారు. నీతి నిజాయితీతో ఆయన సినిమాల్లోకి వచ్చారని.. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే ముఖ్యమంత్రి అయ్యారని వ్యాఖ్యానించారు. ప్రాంతీయ పార్టీ అయిన తెలుగుదేశం దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించిందని.. కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటులో ముఖ్యపాత్ర పోషించిందని సీఎం చంద్రబాబు తెలిపారు.

## ఎన్టీఆర్‌ది చెరిగిపోని సంతకం

మొదటిపేజీ తరువాయి

ఎన్ని తరాలు మారినా మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు ప్రభావం చరిత్రలో ఎప్పటికీ చెరిగిపోదని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా చిరంజీవి ఘన నివాళులు అర్పించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'ఎన్ని తరాలు మారినా ఆ తారక రాముని ప్రభావం చరిత్రలో ఎప్పటికీ చెరిగిపోదు'.. తెరపై అనేక పాత్రలను సజీవంగా ఆవిష్కరించిన మహానటుడిగా.. ప్రజా జీవితంలో తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా.. అందరి హృదయాల్లో శాశ్వత స్థానాన్ని సంపాదించిన నందమూరి తారక రామారావు చిరస్మరణీయులు. ఇటీవల ఎన్టీఆర్ జాతీయ పురస్కారం నాకు లభించడం కూడా ఎంతో ప్రత్యేకమైన గౌరవంగా భావిస్తున్నాను. అది ఆయనపై నాకు ఉన్న గౌరవానికి మరింత విలువైన గుర్తింపుగా నిలిచిపోతుంది. ఆ మహనీయుని జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ..' అని రాసుకొచ్చారు.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

మొదటిపేజీ తరువాయి

గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం ఉదయం హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,56,060గా ఉంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.2230 మేర తగ్గింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,43,050గా ఉంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.2050 మేర తగ్గింది. రోవైపు వెండి ధరలు కూడా భారీ తగ్గుదల నమోదు చేశాయి. వెండి కిలోకు పదివేల రూపాయల మేర తగ్గింది. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.2,85,000గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2,75,000గా ఉంది. అలాగే చెన్నైలో కిలో వెండి ధర రూ.2,85,000గా, బెంగళూరులో రూ.2,75,000గా ఉంది.

## జగన్.. ఈసారి మీకు ఆ ఛాన్స్ ఇవ్వం:

మొదటిపేజీ తరువాయి

అమరావతి: జగన్ హయాంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. గత ప్రభుత్వ నిర్వాకంతో ఉన్నవాటినీ వెళ్లగొట్టారని విమర్శించారు. తెదేపా మహానాడులో ఆయన మాట్లాడారు.

"వైకాపా హయాంలో అన్న క్యాంటీన్లు తొలగించారు. పేదలు రూ.5కే కడుపునిండా తినే పథకాన్ని ఎత్తివేయొద్దని శాసనసభలో కోరినా వినిపించుకోలేదు. ఏ రాష్ట్రానికైనా పరిశ్రమల ద్వారానే ఆదాయం వస్తుంది. ఆ ఆదాయాన్ని పేదల సంక్షేమానికి ఖర్చు చేయొచ్చు. రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్ సీఎం చంద్రబాబు. 24 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో రూ.24లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. అమరావతి నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. పోలవరం ప్రాజెక్టును గాడిన పెట్టాం. ప్రజలు, ప్రాంతాల మధ్య జగన్ తగవులు పెట్టి 3 రాజధానులన్నారు. మూడు ప్రాంతాల్లోనూ వైకాపాకు ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టారు.

2014-19 మధ్య తెదేపా అధికారంలో ఉండగా జరిగిన అభివృద్ధి, సంక్షేమం గతంలో ఎప్పుడూ జరగలేదు. కానీ మనం చేసింది చెప్పుకోలేదు. వైకాపా అబద్ధాలను ప్రజలు నమ్మడంతో 2019లో మనకు నష్టం జరిగింది. జగన్.. ఈసారి మీకు ఆ ఛాన్స్ ఇవ్వం. చేసిన పనులు ప్రజలకు చెప్పి.. వారిని చైతన్యపరిచి ఈ రాష్ట్రంలో వైకాపాను పాతాళానికి పాతిపెడతాం" అని అచ్చెన్నాయుడు అన్నారు.

# ఆఖరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తాం,

**●రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 28, 2026: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా రైతుల వద్ద నుండి ఆఖరి ధాన్యం గింజ వరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ మండలం బావురావుపేట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.సి. అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి, అధికారులతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఎకరానికి 25 క్వింటాళ్ల ధాన్యం వచ్చేదని, ఈసారి 28 నుండి 32 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తుందని తెలిపారు. చెన్నూర్, కోటపల్లి ప్రాంతాలలో పంట ఆలస్యంగా వస్తున్నందున జూన్ 15వ తేదీ వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. 2022-23 లో 1 లక్ష 13 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఈసారి ఇప్పటివరకు 1 లక్ష 27 వేల మెట్రిక్ టన్నుల





ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, జూన్ 6వ తేదీ వరకు 30 వేల నుండి 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, మొత్తంగా దాదాపు 1 లక్ష 60 వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉందని తెలిపారు. హమాలీల సమస్యను అధిగమించేందుకు స్థానికంగా హమాలీలను తీసుకొని ధాన్యం ఎగుమతి, దిగుమతులను వేగవంతం చేయడం జరిగిందని తెలిపారు. లారీలు సమకూర్చడం కొరకు సింగరేణి సంస్థతో మాట్లాడడం జరిగిందని, ఇసుక లారీలను ధాన్యం రవాణాకు మళ్ళించడం జరిగిందని తెలిపారు. కొందరు ఉద్దేశపూర్వకంగా రైతులను ఆందోళన చేపట్టే దిశగా రెచ్చగొడుతున్నారని, పార్టీలకు అతీతంగా రైతుల సంక్షేమం కోసం కలిసి రావాలని తెలిపారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, అర్హులైన లబ్ధిదారులకు అందించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు.

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ చెన్నూర్ మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని, జైపూర్ మండలంలో వచ్చే 3 రోజులలో ధాన్యం ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. పెద్దపల్లి, కరీంనగర్ లలో హమాలీలతో కలిపి 2 గోదాములను ఇచ్చారని, అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు నష్టం కలగకుండా ధాన్యం నిల్వ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని జైపూర్ మండలంలో గల సుముఖ గోదాములోనికి చెన్నూర్ నుండి వచ్చే ధాన్యాన్ని అనుమతించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు 70 శాతం ధాన్యం ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, చెన్నూర్, కోటపల్లి మండలాలకు సంబంధించి ధాన్యం ప్రక్రియను 15 రోజులలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వచ్చే నెల 7వ తేదీ నుండి వర్షాలు వచ్చే అవకాశం ఉందని, ఈలోగా ధాన్యం కొనుగోలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం దాదాపు 10 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంటను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

అంతకుముందు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూరు మండల కేంద్రంలో కొనసాగుతున్న నైపుణ్యాభివృద్ధి కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహానేత స్వర్గీయ ఎన్టీ ఆర్ గారికి భారతరత్న ఇచ్చి సత్కరించాలి. 103 జయంతి సందర్భంగా అభిమానుల విజ్ఞప్తి.

జన సముద్రం న్యూస్ మే 28 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా

సంక్షేమపథకాలసృష్టికర్తమహిళాపక్షపాతి తెలుగు ప్రజల ఇలవేల్పు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ గారికి భారతరత్న ఈ ఇచ్చి సత్కరించాలి.

తెలుగు ప్రజలుడ అభిమానుల డిమాండ్.తెలుగువారి అభిమాన కథానాయకుడు, పేద ప్రజల పెన్నిధి, బడుగు బలహీన వర్గాలఆరా ధ్యనేత, ఆర్థికంగా వెనుకబడిన వారికి చట్టసభలలో ప్రాతినిధ్యంకల్పించిన నిజమైన ప్రజానేత, సంక్షేమ పథకాల రూపకర్త, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, చట్టసభలలో, స్థానిక సంస్థలలో మహిళలకు అధిక ప్రాధాన్యం కల్పించి, మహిళలకు ప్రత్యేక విశ్వవిద్యాలయం ఏర్పాటుచేసిన మహిళా పక్షపాతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలందించిన మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు గారికి భారత అత్యున్నత గౌరవ పురస్కారమైన,, భారతరత్న,, ఇచ్చి సత్కరించాలని 20 కోట్ల మంది తెలుగు ప్రజలు మరియు ఎన్టీఆర్ అభిమాన సంఘాలు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ 103వ జన్మదినోత్సవం సందర్భంగా దివ్య క్షేత్రం భద్రాద్రిలో నందమూరితారక రాముని విగ్రహానికి పూలమాలలు వేసి ఆ మహనీయునికి ఘన నివాళులు సమర్పించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ అభిమాన




సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రామావఝుల. రవికుమార్ ప్రసంగిస్తూ తెలుగు ప్రజల ఆత్మ గౌరవ పరిరక్షణ కోసం తెలుగుదేశం పార్టీ స్థాపించి కేవలం9 నెలల సమయంలోనే అనేక సంచలనాలు



సృష్టించికోట్లాదిమంది ప్రజల అభిమానంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణం చేసి ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను రూపొంది చి, ముఖ్యంగా రెండు 2 రూపాయలకే కిలో బియ్యం పథకం ద్వారా బడుగు బలహీనవర్గాల,పేదవారి ఆకలి తీర్చిన అన్న స్వర్గీయ ఎన్టీఆర్ గారికి వెంటనే భారత రత్న ఇచ్చి సత్కరించాలని, ఎన్టీఆర్ అభిమానులు, కోట్లాదిమందితెలుగు ప్రజలు కోరుతున్నట్లు ఎన్టీఆర్ అభిమాన సంఘం జిల్లాఅధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకొని శ్రీ ఎన్టీఆర్ కు భారతరత్న వెంటనే ప్రకటించే విధంగా కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఎన్టీఆర్ అభిమాన సంఘాల వారు కోరుతున్నారు. భారత ప్రజారత్న స్వర్గీయ ఎన్టీఆర్ అమర్ రహే అంటూ అభిమానులు నినదించారు.

## మత సామరస్యానికి ప్రతీక ,త్యాగానికి ప్రతి రూపంగా నిలిచే పండుగ బక్రీద్ ఆరెకపూడి గాంధీ

జనసముద్రం న్యూస్ కూకట్ పల్లి ప్రతినిధి మే 29

కూకట్ పల్లి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఈద్గా వద్ద జరిగిన సామూహిక ప్రార్థనలో తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ముస్లిం సోదర, సోదరిమనులందరికీ బక్రీద్ పర్వదినం శుభాకాంక్షలు తెలియచేసిన ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ పవిత్ర బక్రీద్ కేవలం ఒక పండుగ మాత్రమే కాదు అని, అది దైవ భక్తికి, నిస్వార్థ త్యాగానికి నిదర్శనం అని, అల్లా పట్ల ప్రవక్త ఇబ్రహీం చూపిన అచంచలమైన విశ్వాసాన్ని స్మరించుకుంటూ ముస్లింలు ఈ పండుగను




జరుపుకుంటారు అని, బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ,చాలా పవిత్రమైన పండుగ అని,మత సామరస్యానికి ప్రతీక అని ,త్యాగానికి ప్రతి రూపంగా నిలిచే ఈ పండుగ రోజున సమస్త మానవాళికి శాంతి చేకూరాలని అల్లాను ప్రార్థిస్తూ మత సామరస్యాన్ని ప్రతిభింభించేలా బక్రీద్ పండుగను భక్తి శ్రద్దల తో జరుపుకోవాలని కోరుకుంటూ ముస్లిం సోదర సోదరీమణులందరికి బక్రీద్ పర్వదిన శుబాకాంక్షలు తెలియచేయడం జరిగినది ,బక్రీద్ చాలా పవిత్రమైన పండుగ అని ,మత సామరస్యానికి ప్రతీక అని ,ముస్లిం సోదరులందరు .పండుగను చక్కటి వాతావరణం లోకుటంబ సభ్యుల మధ్య ఆనందాయకంగా, సంతోషకరంగా జరుపుకోవాలని కోరడం జరిగినది.బక్రీదు పండుగను విజయవంతంగా, ఆనందముగా జరుపుకోవాలని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు .

ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ పట్టణంలో బక్రీద్ పండుగ సందర్భంగా అన్వర్ హుస్సేన్‌కు శుభాకాంక్షలు తెలిపిన జాలే నర్సింహారెడ్డి

జన సముద్రం న్యూస్ మే 28 దేవరకొండ. జిల్లా నల్గొండ

నల్గొండ జిల్లా దేవరకొండ పట్టణంలో పవిత్ర బక్రీద్ పండుగ సందర్భంగా ప్రముఖ నాయకులు జాలే నర్సింహారెడ్డి చందు నాయక్ కలిసి అన్వర్ హుస్సేన్‌కు




పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, మానవతా విలువలకు, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో మత సామరస్యం, పరస్పర ప్రేమాభిమానాలు మరింత బలపడాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆనందోత్సాహాలతో బక్రీద్ పండుగను జరుపుకోవాలని కోరారు. అలాగే ఈ పవిత్ర పండుగ సందర్భంగా ప్రతి ఇంటా సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం నెలకొనాలని ప్రార్థిస్తూ, బక్రీద్ పండుగ సమాజంలో ఐక్యతను పెంపొందించే మహత్తర పండుగ అని అన్నారు. ఈ సందర్భంగా అన్వర్ హుస్సేన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు

## ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కుంభం

జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:

భువనగిరి పట్టణంలో బక్రీద్ పండుగ పర్వదినం సందర్భంగా హైదరాబాద్ చౌరస్తా వద్ద గల ఈద్గాలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలో



పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వారితోపాటు భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళ పల్లి శ్రీవాణి రవికుమార్,టీపీసీసీ డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్ ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# దశబ్ద కాలంగా పోరాటం

షాబాద్ జనసముద్రం న్యూస్ మే 28 రంగారెడ్డి జిల్లా. చేవెళ్ల నియోజకవర్గం ప్రతినిధి.



షాబాద్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు గురించి దశాబ్ద కాలంగా ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్న. అయినా స్పందన లేదు ప్రభుత్వం జూనియర్ కళాశాల అందుబాటులో లేక పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారు స్థానిక ఎమ్మెల్యే కలసి వినతి పత్రాలు ఇచ్చిన ఏమి లాభం లేదు ఉన్నత అధికారులకు వినతి పత్రాలు సైతం అందజేయడం జరిగిందిబర్ల శ్రీకాంత్ ABVP రాష్ట్ర నాయకులు

## దశదినకర్మకు హాజరైన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి

జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:

బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన మంగ కుమార్ దశదినకర్మ కార్యక్రమానికి హాజరై,వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించిన కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్,నాయకులు మంగ అశోక్,రిపోర్టర్ సాయి తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులు ఈద్గా నమాజ్ గడ్డ వద్ద ప్రత్యేక ప్రార్థనలు

జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:

బీబీనగర్ పట్టణ కేంద్రంలో ఈదుగా నమాజ్ గడ్డ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి మత గురువు బోధించిన సూక్తులను పాటిస్తూ,కులమతాలకతీతంగా ఈ పండుగను జరుపుకోవాలని,ఒకరికొకరు సోదర భావంతో మెలగాలని ప్రజా ప్రతినిధులతో అలైబలై తీసుకుంటూ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈద్గా నమాజ్ గడ్డ కమిటీ సభ్యులు ఖాజా మైనుద్దీన్,ఎండి ఫరీద్,ఎండి మోయిన్,ఎండి ఖలీల్,ఎండి అస్లాం,ఎండి ఫాస్సి,బీబీనగర్



మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్,బీబీనగర్ మాజీ ఉపసర్పంచ్ ఎండి దస్తగిరి,ప్రజా ప్రతినిధులు,పోలీస్ శాఖ సిబ్బంది,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్యాగం సహనం ఐక్యమత్యానికి ప్రతీక బక్రీద్

జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:

బీబీనగర్ మండల పరిధిలోని జియాపల్లి గ్రామంలో బక్రీద్ పండుగ పర్వదినం సందర్భంగా త్యాగం,సహనం,ఐకమత్యానికి ప్రతీక బక్రీద్.దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసిన జియాపల్లి మాజీ ఎంపీటీసీ మన్నే బాలరాజు,మాజీ సర్పంచ్ మన్నే రాజేశ్వర్. ఈ కార్యక్రమంలో 7వ వార్డ్ సభ్యులు మన్నే రఘునకర్,మన్నే సత్యనారాయణ,యూత్ నాయకులు సాయినాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి,

**గొల్లవాగు ప్రాజెక్టు వద్ద పరిశుభ్రత కార్యక్రమం,**

**స్వచ్ఛందంగా పాల్గొన్న భీమారం యువకులు,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 28,2026:





పర్యావరణ పరిరక్షణ, జీవవైవిద్యం కొరకు ప్రతి వ్యక్తి కృషి చేయాలని, అప్పుడే భూమిపై మానవజాతి మనుగడ సాధిస్తుందని భీమారం గ్రామానికి చెందిన యువకులు అన్నారు, గురువారం రోజున భీమారం మండల కేంద్రంలోని గొల్లవాగు ప్రాజెక్టు వద్ద, ఉన్న చెత్తను తొలగించారు, ఈ సందర్భంగా రామల్ల రాజ్ కుమార్, మాట్లాడుతూ భూమిపై ప్లాస్టిక్ వినియోగం పెరిగిపోతుందని, దీనిని నివారించకుంటే రాబోయే రోజుల్లో మనుగడకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని, గొల్ల వాగు ప్రాజెక్ట్ ప్రకృతి ఒడిలో ఉన్న అద్భుతమైన ప్రదేశమని, దీనిని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు, ఈ కార్యక్రమంలో యువకులు సిరిపురం మధుకర్, కొక్కుల మహేష్, కొమ్ము మహేందర్, జీవన్ రెడ్డి, ఆవిడపు విజయ్, లక్ష్మీనారాయణ, విశాల్, మాటేటి మహేష్, గాలి పెల్లి వెంకటేశ్వర్లు, తైదల నితిన్, పాల్గొన్నారు

# సత్సంగసధనంలో అత్యంత వైభవంగా శ్రీ ధర్మరాజు పట్టాభిషేకం

- ధర్మం వైపే పరమాత్మ
- శ్రీ శ్రీ శ్రీ సరస్వతి గోవిందరాజులు నాటిన బీజం నేడు మహావృక్షమైంది
- బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 28**






ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సత్సంగ సదనం శ్రీశ్రీ శ్రీ సరస్వతీ గోవిందా రాజుల చారి టేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం అత్యంత వైభవంగా శ్రీ ధర్మరాజు
పట్టాభిషేకం జరిగింది,
శ్రీ ధర్మరాజు పట్టాభిషేకాన్ని వేములవాడ పురోహితులు ఆదిత్య శర్మ శరత్ శర్మలు కన్నుల పండగ గా నిర్వహించారు,ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సత్సంగ సదనం
శ్రీశ్రీ శ్రీ సరస్వతీ గోవిందా రాజుల చారి టేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 20 వ తేదీ నుండి 28 వతేదీ వరకు శ్రీ మహాభారత జ్ఞాన యజ్ఞంను శ్రీ శృంగేరి శారద పీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ కన్నులకు కట్టినట్టుగా మహాభారతాన్ని భక్తులకు బోధించారు, పరమాత్మ ధర్మం వైపు నిలిచారని మనమంతా ధర్మం ప్రకారం మెదలాలని ఆయన పిలుపునిచ్చారు, మహాభారతంలో కురుక్షేత్ర యుద్ధం తర్వాత హస్తినాపురం సింహాసనాన్ని అధిష్ఠించిన ధర్మరాజు (యుధిష్ఠిరుడు) పట్టాభిషేకం ఒక చారిత్రక, ధార్మిక ఘట్టమన్నారు, ఈ పట్టాభిషేకం శ్రీకృష్ణుని ఆధ్వర్యంలో, వ్యాస మహర్షి ఇతర మునుల ఆశీస్సులతో అత్యంత వైభవంగా జరిగిందన్నారు.పట్టాభి
శేకం ముఖ్యాంశాలు:నేపథ్యం: కురుక్షేత్ర యుద్ధంలో కౌరవులందరూ మరణించడంతో హస్తినాపురం రాజుగా ధర్మరాజును శ్రీకృష్ణుడు ప్రకటించాడు. అయితే, బంధుమిత్రుల మరణం వల్ల కలిగిన తీవ్ర మనస్తాపంతో ధర్మరాజు మొదట పట్టాభిషేకానికి నిరాకరించాడని శాంతి పర్వం: భీష్మ పితామహుడు అంపశయ్యపై ఉండి ధర్మరాజుకు రాజధర్మం, మోక్షధర్మం పరిపాలనా మెళుకువలను బోధించాడని దీనినే మనం మహాభారతంలో "శాంతి పర్వం" అని పిలుస్తామన్నారు. ఈ ఉపదేశాల తర్వాతే ధర్మరాజు పరిపాలన చేపట్టడానికి సుముఖుడయ్యాడని.పట్టాభిషేకం: శ్రీకృష్ణుడు, భీముడు, అర్జునుడు మునుల సమక్షంలో ధర్మరాజుకు హస్తినాపురం చక్రవర్తిగా పట్టాభిషేకం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎటువంటి అన్యాయం జరగకుండా ధర్మబద్ధమైన పాలన అందించాడన్నారు, పురుషోత్తం మాసం సందర్భంగా తొమ్మిది రోజులపాటు మహాభారత జ్ఞాన యజ్ఞం ను నిర్వహించిన మహేశ్వర శర్మను వారి తల్లిదండ్రులను సత్సంగ సదనం శ్రీశ్రీ శ్రీ సరస్వతీ గోవిందా రాజుల చారి టేబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి, కార్యదర్శి నగుబోత్ శ్రీనివాస్ గుప్తా దంపతులు భూపతి సారు గంప నాగేంద్ర గుప్తా దంపతులు , రామ్ రెడ్డి సార్ ద్యాప దేవయ్య యాదవ్ లు దుబ్బ విశ్వనాథం మేఘ నరసయ్య , రమేష్ బండారి బాల్ రెడ్డి పోతు ఆంజనేయులు దంపతులు వేణుగోపాల్ స్వామి గోదా గోష్టి మహిళా భక్త బృందం, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితులు బ్రహ్మశ్రీ రాచర్ల దయానంద శర్మ ఇందిరా రాణి దంపతులు గుండం రాజిరెడ్డి అనంతరెడ్డి కిషన్ రెడ్డి, నగుబోతు రాము గుప్తా బొమ్మ కంటీ రాజేశం గుప్త బొమ్మకంటి రాజయ్య గుప్తా లక్ష్మీనారాయణ గుప్తా , మహిళా ప్రతినిధులు పద్మక్క అంజమ్మ
గ్రామానికి చెందిన మహిళా భక్తులు గ్రామస్తులు గోషిక దాసు, గన్న పద్మారెడ్డి గుండారం రవీందర్రావు , పోతు ఆంజనేయులు వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,
పాల్గొన్న భక్త కోటికి మహేశ్వర్ శర్మ చేతుల మీదుగా లడ్డు ప్రసాదాన్ని పంపిణీ చేశారు అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది

# బక్రీద్ పండుగ త్యాగానికి, విశ్వాసానికి ప్రతీక దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి, మే 28 (జనసముద్రం న్యూస్):**



పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని చింతపల్లి మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ఘనంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, విశ్వాసానికి, మానవతా విలువలకు ప్రతీక అని అన్నారు. పరమాత్మ పట్ల విశ్వాసం, సేవాభావం, పరస్పర ప్రేమను చాటిచెప్పే గొప్ప పండుగ బక్రీద్ అని పేర్కొన్నారు. సమాజంలో ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే సందేశాన్ని ఈ పండుగ అందిస్తుందని తెలిపారు.ముస్లిం సోదరులను ఉద్దేశించి మాట్లాడుతూ మత సామరస్యాన్ని కాపాడుకుంటూ ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవ భావంతో జీవించాలని సూచించారు. అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా ఉంటేనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. పండుగలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించే వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఎమ్మెల్యే ముస్లిం మత పెద్దలను, యువకులను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి మైనారిటీ మత పెద్దలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, చింతపల్లి మాజీ సర్పంచ్ ముచ్చట్లు యాదగిరి, సర్పంచ్ కాసారపు శ్వేత శ్రీనివాస్, ఎండి జహంగీర్, రియాజ్ భాషా, ఎలిమినేటి నరసింహ, ఆంజనేయులు, గోవిందు రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 29**



కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కె పి ఎచ్ బి డివిజన్ వసంత్ నగర్ లో ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించి ఆయనతో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా రాజకీయ జీవితం ఎన్టీరామారావు తో ప్రారంభమైందని.. నేను మొట్టమొదట ఓటు హక్కు తెలుగుదేశం పార్టీ నుంచే వినియోగించుకున్నానని గుర్తు చేసుకున్నారు.. అలాగే ఎన్టీఆర్ విగ్రహాలను ఏర్పాటు చేయడమే కాకుండా ఆయన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని.. ఎయిర్ పోర్టుకు ఎన్టీఆర్ పేరు పెట్టాలని.. కేపిహెచ్బి డివిజన్లో మూడు ఎకరాల స్థలంలో ఎన్టీఆర్ పేరు మీద స్కూల్ నిర్మాణం చేపట్టామని.. దాన్ని పూర్తి చేయాల్సిన బాధ్యత కూడా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు.. తెలంగాణలో పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి బీసీ, ఎస్సీ వంటి కులాల వారి అభ్యున్నతికి తోడ్పడిన గొప్ప మహానుభావుడు.. గొప్ప నటుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు ఎంతోమందికి ఆదర్శంగా నిలిచి యుగ పురుషుడిగా చరిత్రలో నిలిచిన మహోన్నతమైన వ్యక్తి అని అన్నారు... ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ,డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి సీనియర్ నాయకులు శ్యామలరాజు, వసంత్ నగర్ వాసులు ..స్థానిక ప్రజలు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సాయి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు

**చింతపల్లి, మే 28 (జనసముద్రం న్యూస్):**





చింతపల్లి మండల కేంద్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన సాయి సన్నిధికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ .రామచంద్ర రావు విచ్చేసి శ్రీ సాయిబాబాను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ఆయనకు సాయి సన్నిధి చైర్మన్ మంచికంటి ధనంజయ్, ట్రస్ట్ సభ్యులు, భక్తులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభ స్వాగతం అందించి ప్రత్యేక వేద ఆశీర్వచనం చేశారు. ఆలయంలోని సాయిబాబా విగ్రహం వద్ద ప్రత్యేక హారతులు ఇచ్చి రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ సాయిబాబా బోధనలు సమాజానికి మార్గదర్శకమని అన్నారు. ప్రేమ, సేవ, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు. ఆలయ ఆధ్యాత్మిక వాతావరణం ఎంతో ప్రశాంతంగా ఉందని, భక్తులకు ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాయి సన్నిధి చైర్మన్ మంచికంటి ధనంజయ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి భక్తుల సహకారం ఎంతో ఉందని తెలిపారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించే దిశగా ట్రస్ట్ కృషి చేస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు రామచంద్రరావును శాలువాతో సత్కరించి ఆలయ ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మంచికంటి ధనంజయ్, ట్రస్టు సభ్యులు, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు సముద్రాల నరేష్, శివర్ల రమేష్, మోర వెంకటరమణ, గజ్జ అభినవ్, బీజేపీ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంచవటి కాలనీలో మాజీ కార్పొరేటర్ పాదయాత్ర -- పౌర సమస్యలపై పరిశీలన

**మాచబొల్లారం( మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా )**
**28 మే (జన సముద్రం న్యూస్)**



మాచబొల్లారం పరిధిలోని పంచవటి కాలనీలో నివాసితులు ఎదుర్కొంటున్న పౌర సమస్యలను పరిశీలించేందుకు గురువారం మాజీ కార్పొరేటర్ రాజ్ జేతేందర్ నాథ్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని దెబ్బతిన్న సీసీ రోడ్లు, ఓపెన్ నాలా సమస్యలను పరిశీలించి సంబంధిత ఇంజినీరింగ్ అధికారులైన డీఈ మహేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ విఘ్నేష్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.అలాగే కాలనీలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, పచ్చదనం పరిరక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేస్తామని మాజీ కార్పొరేటర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ ఆర్‌డబ్ల్యూఏ సభ్యులు లక్ష్మీ నారాయణ, రాజీవ్, దర్శన్, మహిపాల్, రాము, యశ్వంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.
కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, సర్వేష్ యాదవ్, వెంకటేష్, దేవా, జితేందర్, కొండల్ రెడ్డి తదితరులు కూడా పాల్గొన్నారు.

# మధిర పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా యన్టీఆర్ జయంతి వేడుకలు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర మే 28,**



ఈ రోజు ఉదయం 9 గంటలకు మధిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామా రావు గారి జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయం లో పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన జయంతి వేడుకలు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో పార్టీ జండా ఆవిష్కరణ,ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, అనంతరం ఈ ఏడాది లో టీడీపీ పార్టీకి ఎనలేని సేవలు అందించి మరణించిన నాయకుల పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కొద్దిపాటి నిముషాలు మౌనం పాటించి ,పట్టణంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు పట్టణ తెలుగుదేశం పార్టీ ఆద్వర్యయంలో పలు సెంటర్ లలో పులిహోర,మజ్జిగ పంపిణీ చేశారు,
జిల్లా నాయకురాలు కోనేరు రాణి గారి ఆర్థిక సహాయం తో జిలుగుమాడులో ఉన్న నిస్సి హరిణి ఆశ్రమంలో వికలాంగులకు,వృద్ధులకు చీరెలు పంపిణీ చేశారు ముఖ్యనాయకులు మల్లాది హనుమంతరావు, మార్నిడిపుల్లారావు, ములకపల్లి వినయ్ కుమార్,(17 వ వార్డు కౌన్సిలరు) చట్టు వెంకటేశ్వర్లు,(ప్రధాన కార్యదర్శి) మేడిపల్లి రాణి (రాష్ట్ర మహిళా కార్యదర్శి), చావా శివాజీ గారు,గద్దల ప్రకాశరావు గారు, మాదాలనరసింహారావు, మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందేలా కృషి చేశారు అని అన్నారు,వారుచేసిన జనరంజక పథకాలను గుర్తు చేశారు.ఎన్టీఆర్ ఆశయసాధనకై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు,లోకేశ్ గారు కృషి చేస్తూ ప్రజారంజక పాలన అందిస్తున్నారని కొనియాడారు,ఈ కార్యక్రమంలో మన్నేపల్లి రత్నకుమారి,జమ్ముల కోటేశ్వరావు,గడ్డం మల్లికార్జున, సీనియర్ నాయకులు పాశం రామనాథం, వీరవల్లి కోటేశ్వరావు,వాసిరెడ్డి ఈశ్వరావు, పోతినేని కోటేశ్వరావు,నాగులవంచ శ్రీనివాసరావు, వేల్పుల కొండ,రావూరి రంగయ్య, వినుకొండ కృష్ణమూర్తి, గూడెల్లి నాగయ్య, కేశవపట్నం రామయ్య,తిరుపతి కృష్ణమూర్తి,చెన్నం స్వామి,బోనాల ప్రసాద్, తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# బడుగుల పెన్నిధి అన్న ఎన్టీఆర్..!





## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, మే 28 ;**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, బడుగుల పెన్నిధి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. గురువారం అన్న ఎన్టీఆర్ 103 వ జయంతి సందర్భంగా టీడీపీ శ్రేణులు స్థానిక పార్క్ సెంటర్ లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిథిగా పాల్గొని, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీగా తరలివచ్చిన కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి, మీడియాతో మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల ప్రజల అభ్యున్నతికి ఎన్టీఆర్ చేసిన సేవలను స్మరించుకున్నారు. అనేక సంస్కరణ ద్వారా సంక్షేమాన్ని పరుగులు పెట్టించి, దేశానికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. సినీ రంగంలోనే కాక, రాజకీయ రంగంలోనూ తనదైన ముద్ర వేసుకుని, తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నతమైన ఆశయాలున్న వ్యక్తి రామారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు యెనుముల కేశవరెడ్డి, కజ్జం సైదయ్య, పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, సాతులూరి కుమార్, వజ్రం నాయక్, షేక్ అన్వర్, సినిమా హాల్ జానీ, ముజఫర్, మంగమ్మ,శాంతి, కండె పార్వతీ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**



బీబీనగర్ మండల పరిధిలోని వెంకిర్యాల గ్రామంలో ఇటీవల దురదృష్టం షాత్తు అనారోగ్యంతో చింతకింది పెద్ద లక్ష్మమ్మ మృతి చెందడం జరిగింది.వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ,వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలుపుతూ కీర్తిశేషులు గాయపాక లక్ష్మయ్య జ్ఞాపకార్థంగా వారి కుమారుడు పాల భాస్కర్ గాయపాక ఆర్థిక సహాయంగా బియ్యము మరియు పెరుగు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఓట్టి పల్లి కుమార్,జీర్కపల్లి నాగరాజు ,పెద్ద రాముల శ్రీకాంత్,చింతకింది బుచ్చయ్య, చింతకింది ముత్యాలు,చింతకింది యాదయ్య,బచ్చీగాళ్ళ యాదయ్య,పెద్ద రాముల నరేష్,పెద్ద రాముల యాదయ్య,బైండ్ల యాదయ్య మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం..!

## తెలుగు ఖ్యాతిని చాటిన ఆదర్శమూర్తికి నివాళులు..! మహానాడు వేడుకల్లో తాడిశెట్టి, గౌతమ్





**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, మే 28;**

ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయమని నియోజకవర్గ పరిశీలికులు తాడిశెట్టి మురళీమోహన్ చెప్పారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 103వ జయంతి సందర్భంగా వెల్దుర్తి, మాచర్ల పట్టణం, మాచర్ల మండలం పరిధిలో రెండో రోజు నిర్వహించిన మహానాడు వేడుకలకు తాడిశెట్టితో కలిసి యువ నాయకులు జూలకంటి గౌతమ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా యుగపురుషుడు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వేలాది మంది కార్యకర్తల సమక్షంలో భారీ కేకులు కట్ చేసి, ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. సంస్కరణలకు పెద్దపీట వేసి, అన్నీ వర్గాలను ఆదుకున్న విధానాన్ని తాడిశెట్టి కార్యకర్తలకు వివరించారు.

### తెలుగు ఖ్యాతిని చాటిన ఆదర్శమూర్తి కి నివాళులు..!

తెలుగుజాతి ఖ్యాతిని,కీర్తిని ఖండాంతరాలకు చాటిన ఆదర్శమూర్తి అన్న నందమూరి తారక రామారావు అని టిడిపి యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి కొనియాడారు. సంక్షేమంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి, తెలుగు రాష్ట్రాలలో టిడిపికి మంచి పునాదులు వేశారని గుర్తు చేశారు. ప్రజలకు కార్యకర్తలకు ఏదైనా మంచి జరిగింది అంటే అది తెలుగుదేశం పార్టీతోనే అని వివరించారు. కార్యకర్తల సంక్షేమం కోసం చంద్రబాబు లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్న దార్శనికులు చంద్రబాబు ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి ఉండటం మన అదృష్టమని అని గౌతమ్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెగ్యులర్ మెడికల్ క్యాంపు ను వినియోగించు కోవాలి

**గన్నవరం నియోజకవర్గం జన సముద్రం ప్రతినిధి సురేష్**

గన్నవరం కొత్తపేటలోని రోటరీ కళ్యాణమండపంలో ఈనెల 31వ తేదీ (ఆదివారం) రెగ్యులర్ మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు జీబీఆర్ ఫౌండేషన్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం, రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం మానవతా సంస్థలు తెలిపాయి.అమరజీవులు కొసరాజు నాగేశ్వరరావు, చిరంజీవి, తాన్యాకుమారి ల స్మారకార్థం నిర్వహించే ఈ క్యాంపును వినియోగించు కోవాలి అని నిర్వాహకులు అనుమోలు వెంకటేశ్వరరావు, కర్ర వరప్రసాద్, మరీదు వరప్రసాద్, వీవీ కృష్ణమోహన్ గురువారం విలేకరుల సమావేశంలో ప్రకటించారు.బీపీ, షుగర్, పిట్స్ (మూర్ఛ) పక్షవాతం వ్యాధులకు ఈ క్యాంపు ఉపయోగపడుతుందని. రిపోర్టులు పరిశీలించి రెండు నెలలకు సరిపడా మందులు కేవలం ?200కు అందిస్తామని. డాక్టర్



గోపాలం శివన్నారాయణ , డాక్టర్ సీ. అంజనీ కుమార్, డాక్టర్ వి. మనస్వి, డాక్టర్ సంపత్ కుమార్, డాక్టర్ శ్రావ్య లు వైద్యం అందిస్తారని అన్నారు.ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ గోపాలం శివన్నారాయణ నేతృత్వంలో ఏపీ, తెలంగాణలోని 40 ప్రాంతాల్లో 22 ఏళ్లుగా ఈ క్యాంపులు నిర్వహిస్తున్నామని, సంవత్సరానికి 55 వేల మందికి వైద్య సేవలు అందిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.బీపీ, షుగర్ అదుపులో ఉంచుకోకపోతే గుండె, మూత్రపిండాలు, కంటిచూపు దెబ్బతింటాయని. వైద్య ఖర్చులు భరించలేక ప్రజలు దూరమవుతున్నారని, ఈ నేపథ్యంలోనే సుందరయ్య విజ్ఞాన కేంద్రం, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి రెండు నెలలకు ఒకసారి (మే, జూలై, సెప్టెంబర్, నవంబర్, జనవరి, మార్చి నెలలో చివరి ఆదివారం) ఉదయం 6 నుంచి 10 గంటల వరకు ఈ క్యాంపు జరుగుతుందని అన్నారు.షుగర్ ఉన్నవారు క్యాంపుకు 2-3 రోజుల ముందు పరీక్షలు చేయించుకుని రిపోర్టులు తీసుకురావాలని. బీపీ ఉన్నవారు బీపీ రిపోర్టు, గతంలో వాడుతున్న మందుల అట్టలు తీసుకురావాలని. క్యాంపులో ఎలాంటి పరీక్షలు ఉండవు అని, ఇన్సులిన్ వాడేవారికి ప్రతి సీసా ?75కు అందుతుందని. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# ఈడీ దాడులు ప్రజాస్వామ్యానికి విఘాతం - సిపిఎం

గన్నవరం నియోజకవర్గం జనసముద్రం ప్రతినిధి సురేష్

కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కుటుంబ సభ్యులు ఉండే 12 ప్రాంతాల్లో ఈడీ బుధవారం ఉదయం ఐదు గంటలపాటు చేసిన దాడులు విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు అన్నారు.

గన్నవరం మండల కేంద్రంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. 'ఈడీ-మోడీ డౌన్ డౌన్', 'గో బ్యాక్' అంటూ నినాదాలు చేశారు. ప్రశ్నించే గొంతులను దాడులతో అణచలేరని నరసింహారావు పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపును కప్పిపుచ్చేందుకు ఈ దాడులు చేస్తుందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే దాడులతో ఆపలేరని, ఇది మరిన్ని పోరాటాలకు



దోహదపడుతుందని హెచ్చరించారు.

ప్రజాస్వామ్య దేశమా లేక దాడుల దేశమా అనే సందేహం కలిగేలా మోడీ పరిపాలన సాగుతోందని, ఈ దాడులతో ప్రతిపక్షాలను భయపెట్టలేరన్నారు. ఈడీ దాడులను నిరసిస్తున్న సీపీఎం ఆల్ ఇండియా కార్యదర్శి ఎంఏ బేబీతోపాటు పలువురిని అరెస్ట్ చేయడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. దుర్మార్గంగా కాంగ్రెస్ బిజెపితో కలిసి ఈ దాడులకు పురికొల్పడం మరింత దుర్మార్గమని అన్నారు.

ప్రముఖ న్యాయవాది అనుమోలు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యాన్ని పాతర పెట్టే పద్ధతుల్లో బీజేపీ పరిపాలన సాగుతుందని, ప్రజా ఉద్యమాల ద్వారానే బీజేపీకి అడ్డుకట్ట వేయగలమని అన్నారు.

సీపీఐ నాయకులు విజయరావు మాట్లాడుతూ, ఈవీఎంల ద్వారా ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చి దాడులు, బెదిరింపులతో ప్రతిపక్షాలను అణచలేరని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు, బి. మరియదాసు, మాజీ సర్పంచ్ లు బడుగు బాలమ్మ, గొంగటి వీర్రాజు,మిరప నాగేశ్వరావు, ఆవుటపల్లి సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులను దోచుకుంటున్న ప్రభుత్వం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు

**చింతపల్లి, మే 28 :జనసముద్రం న్యూస్ ప్రతినిధి**

రైతుకోసం -- బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా బుధవారం చింతపల్లి మండల కేంద్రంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్ర రావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులపై జరుగుతున్న అక్రమాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.తరుగు, తాలు పేర్లతో రైతుల బస్తాకు 3 కేజీల నుంచి 5 కేజీల వరకు కోతలు విధిస్తూ, అదనంగా డబ్బులు వసూలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. మిల్లర్లు, అధికారులు కుమ్మక్కై రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు.నల్గొండ జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్యాయం జరుగుతోందని, ముఖ్యంగా చింతపల్లి కొనుగోలు కేంద్రంలో అక్రమ వసూళ్లు ఎక్కువయ్యాయని పేర్కొన్నారు. రైతుల కష్టాన్ని దోచుకునే వారిపై



ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతులకు న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం



చేశారు. కొనుగోలు కేంద్రాల్లో పారదర్శక విధానం అమలు చేసి రైతులకు పూర్తి మద్దతు ధర అందేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి ,చింతపల్లి బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు సముద్రాల నగేష్, లాలు నాయక్ ,కుకుడపు రామకృష్ణ ,శివర్ల రమేష్, మోర వెంకటరమణ, గజ్జ అభినవ్ తో పాటు బీజేపీ నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం..!

**తెలుగు ఖ్యాతిని చాటిన ఆదర్శమూర్తికి నివాళులు..!**

**ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం మహానాడు వేడుకల్లో తాడిశెట్టి మురళీమోహన్, గౌతమ్ రెడ్డి**

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి/మాచర్ల/మాచర్ల మండలం, పల్నాడు జిల్లా, మే 28 ;**

ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయమని నియోజకవర్గ పరిశీలికులు తాడిశెట్టి మురళీమోహన్ చెప్పారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 103వ జయంతి సందర్భంగా వెల్దుర్తి, మాచర్ల పట్టణం, మాచర్ల మండలం పరిధిలో రెండో రోజు నిర్వహించిన



మహానాడు వేడుకలకు తాడిశెట్టితో కలిసి యువ నాయకులు జూలకంటి గౌతమ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా యుగపురుషుడు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వేలాది మంది కార్యకర్తల సమక్షంలో భారీ కేకులు కట్ చేసి, ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. సంస్కరణలకు పెద్దపీట వేసి, అన్నీ వర్గాలను ఆదుకున్న విధానాన్ని తాడిశెట్టి కార్యకర్తలకు వివరించారు.

తెలుగుజాతి ఖ్యాతిని,కీర్తిని ఖండాంతరాలకు చాటిన ఆదర్శమూర్తి అన్న నందమూరి తారక రామారావు అని టిడిపి యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి కొనియాడారు. సంక్షేమంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి, తెలుగు రాష్ట్రాలలో టిడిపికి మంచి పునాదులు వేశారని గుర్తు చేశారు. ప్రజలకు కార్యకర్తలకు ఏదైనా మంచి జరిగింది అంటే అది తెలుగుదేశం పార్టీతోనే అని వివరించారు. కార్యకర్తల సంక్షేమం కోసం చంద్రబాబు లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్న దార్శనికులు చంద్రబాబు ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి ఉండటం మన అదృష్టమని అని గౌతమ్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన టీడీపీ నాయకులు"

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మే 28**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా మల్కాజిగిరి అసెంబ్లీ పరిధిలోని సఫిల్ గూడ, గాంధీ నగర్ ప్రాంతాల్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి అసెంబ్లీ కోఆర్డినేటర్లు వగ్గు చంద్రశేఖర్ రావు, కరణం గోపి పాల్గొన్నారు. అలాగే డివిజన్ అధ్యక్షులు పిట్ల



రామకృష్ణ ముదిరాజ్, బిగుళ్ల శ్రీనివాస్, బుర్ర రాజు గౌడ్, సోమారం రమేష్, బిగుళ్ల ప్రతాప్ తదితర నాయకులు హాజరయ్యారు.అదేవిధంగా నర్సమ్మ, సుమన్ బాబు, సుధాకర్, టీఎన్టీయూసీ సుందర్, లక్ష్మణ్, భాస్కర చారి, ఈశ్వర్, శ్రీనివాస్, శ్రీనివాస్ నాయుడు, జాకి, రవి, మహేష్, రత్నభూషణ్, మోహన్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొని ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు.

## ఎన్టీఆర్ జయంతి సందర్భంగా 5,000 మందికి మజ్జిగ పంపిణీ చేసిన ఎమ్మెస్సార్ దంపతులు..

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 28 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి జయంతిని పురస్కరించుకుని, ద్వారకాతిరుమల లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ గోదావరి జిల్లా మాజీ టీడీపీ ఉపాధ్యక్షులు



మొగతడకల శ్రీనివాసరావు వారి సతీమణి, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మి రమణి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, సామాన్య ప్రజల దాహార్తిని తీర్చేందుకు ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సుమారు 5,000 మంది భక్తులకు బటర్ మిల్క్ (మజ్జిగ) ప్యాకెట్లను అందజేశారు.ఈ సందర్భంగా మొగతడకల శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ...ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవ చేయడం తమకు ఎంతో తృప్తినిస్తుందని అన్నారు. ప్రజా సేవే పరమావధిగా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చివరి గింజ వరకూ మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేస్తాం..

- **వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా పూర్తి మద్దతు ధరతోనే కొనుగోలు..**
- **రవాణా వాహనాలను ధాన్యం కొనుగోలుకు వినియోగించాలి..**
- **డిఫాల్ట్ రైస్ మిల్లులు బకాయిలు చెల్లిస్తే ధాన్యం కేటాయింపు..**
- **మే నెలాఖరులోగా యాసంగి కొనుగోళ్లు పూర్తి చేయాలి..**
- **ధాన్యం కొనుగోళ్ల పై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు**

పెద్దపల్లి జిల్లా సమికృత కలెక్టర్ కార్యాలయంలో పెద్దపల్లి ఐడిఓసీలో నిర్వహించిన యాసంగి ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోళ్ల సమీక్ష సమావేశంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారు,మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు మరియు పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర గారు,పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గారు భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ గారు మరియు రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు గార్లతో లతో కలిసి పాల్గొన్న గౌరవ తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు...

ముందుగా పెద్దపల్లి మండలం పెద్దకల్వల వద్ద కొనుగోలు కేంద్రాన్ని మంత్రులతో కలిసి సందర్శించి రైతులతో మాట్లాడటం జరిగింది..

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...

రాష్ట్రంలో యాసంగి ధాన్యం కొనుగోళ్లు గత ప్రభుత్వంతో పోలిస్తే 25 నుంచి 30 శాతం అధికంగా జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 58 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, 8 లక్షల మంది రైతులకు రూ.11 వేల కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు.

15 నుంచి 17 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందన్నారు.

వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ఎలాంటి కోతలు లేకుండా పూర్తి మద్దతు ధరతోనే కొనుగోలు చేసి బాయిలర్ మిల్లులకు తరలిస్తామని తెలిపారు. మిల్లర్లకు ఏవైనా నష్టాలు వచ్చినా ప్రభుత్వం భరిస్తుందని, రైతులకు మాత్రం నష్టం జరగనివ్వమన్నారు.

రైతుల చివరి గింజ వరకూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. గతంలో డిఫాల్ట్ అయిన రైస్ మిల్లులు బకాయిలు, వడ్డీలు చెల్లిస్తే తిరిగి ధాన్యం కేటాయింపులు ఇస్తామని తెలిపారు. రాబోయే 4 నుంచి 5 రోజుల పాటు ఇతర గూడ్స్ రవాణా నిలిపివేసి వాహనాలను పూర్తిగా ధాన్యం రవాణాకు వినియోగించాలని అధికారులను ఆదేశించారు.

రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 8575 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సుమారు 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తుండగా, ఎఫ్‌సీఐ కేవలం 51 లక్షల మెట్రిక్ టన్నులకే పరిమితమైందన్నారు. ఎఫ్‌సీఐ కేటాయింపులకు మించి అదనంగా 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని తెలిపారు.

డిసెంబర్ 2023 తర్వాత కనీస మద్దతు ధర విధానాన్ని కచ్చితంగా అమలు చేస్తూ రైతులకు ఇప్పటివరకు అదనంగా రూ.16,479 కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం వర్షాల కారణంగా కేవలం 9 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే తడిసిందని, ఆ ధాన్యాన్ని కూడా పూర్తి మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు మాట్లాడుతూ...**

ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నామని తెలిపారు. అవసరమైతే అదనపు గోదాములు అద్దెకు తీసుకుంటామని చెప్పారు.

కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఐదు సార్లు ధాన్యం కొనుగోళ్లు జరిగినప్పటికీ ఎక్కడా ఒక్క కిలో ధాన్యానికి కూడా తరుగు పేరుతో కోత విధించలేదన్నారు. జిల్లాలో ఎక్కడైనా రైతుల నుంచి ఒక్క కేజీ ధాన్యం తరుగు తీసినట్లు తెలిసినా కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా మిల్లర్ల చేత రైతులకు పరిహారం ఇప్పిస్తామని హెచ్చరించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ...

ఇతర జిల్లాల నుంచి కూడా పెద్దఎత్తున ధాన్యం పెద్దపల్లికి వస్తోందని, అందుకు అనుగుణంగా రైస్ కేటాయింపులు పెంచాలని కోరారు. రైతులను ఇబ్బంది పెట్టే మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అలాగే వర్షానికి తడిచిన, రంగు మారిన ధాన్యన్ని కొనుగోలు చేపిస్తామని అన్నారు రైతుల పక్షాన ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని తెలిపారు.

బీజేపీ రైతు గోస అని రైతుల కలల్లో తిరగడం సిగ్గుచెట్టు అని అన్నారు. వడ్లు, మక్కలు కొనుగోలు చేసేదే కేంద్ర ప్రభుత్వం, కానీ మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్ రాష్ట్రల్లో బీజేపీ డబల్ ఇంజన్ ప్రభుత్వం ఉండగా అక్కడి రైతులు తెలంగాణకి వచ్చి మక్కలు అమ్ముకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా మక్కలు కొనుగోలు చేస్తుందని తెలిపారు. ప్రతి పక్షాలు చేస్తున్న విమర్శలు సరికాదని అన్నారు.

ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి గంగయ్య, సురేష్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని కాళిందిని, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సంబంధిత అధికారులు రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడు ఎన్టీఆర్

- **ఎన్.టి. రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు తెలుగుజాతి అన్నా అని పిలుచుకునే ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం సంతోషందేశ చరిత్ర నుంచి ఎవరు స్ఫూర్తి పొందాలన్నా ముగ్గురు జాతి రత్నాలను తలచుకోవాల ని భారత రాజ్యాంగాన్ని రచించి పేదలకు ఓటు హక్కును కల్పించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను మొదటగా స్మరించుకోవాల ని అన్నారు భూ సంస్కరణలు తెచ్చి పేదలకు పంచి హక్కులు కల్పించిన ఇందిరా గాంధీ గారిని తలచుకోవాల ని అన్నారు నీతి, నిజాయితీ, ఉక్కు సంకల్పం కలిగిన నాయకుడు ఎన్టీఆర్ ను స్మరించుకోవాలి మానవ మనుగడ ఉన్నంత కాలం ఈ ముగ్గురు జాతిరత్నాలను స్మరించుకోవాల్సిందే అని కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు విగ్రహాన్ని ఆవిష్కరించడం ఏంటని కొందరు మాట్లాడుకుంటున్నారు.విమర్శలు చేస్తున్నార ని కులాలు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా జాతి గర్వించదగ్గ నాయకుడు ఎన్టీఆర్ ఇది కేవలం ఒక విగ్రహం మాత్రమే కాదు.. రాజకీయాలకు అతీతమైన స్ఫూర్తి అని అన్నారు ఒక ముఖ్యమంత్రిగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం జీవిత కాలం గుర్తుండిపోయే జ్ఞాపకం తుమ్మల, మండవ, కడియం, మోత్కుపల్లి లాంటి ఎందరో నాయకులను తెలంగాణకు అందించిన ఘనత ఎన్టీఆర్ ది కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును కూడా గుర్తించి నాయకుడిని చేసింది ఎన్టీఆర్ నే వాళ్ళే కాదు ఆయన పేరు పెట్టుకున్న వాళ్ళు కూడా ఆయన విగ్రహాన్ని పెట్టడాన్ని విమర్శిస్తున్నార ని అన్నారు కొందరు నకిలీల మాటలను పట్టించుకోవల్సిన అవసరం లేదు సన్నబియ్యం అందించే స్ఫూర్తి వెనక అన్నగారు అందించిన రూ.2 కిలో బియ్యం పథకం ఉంద ని పేర్కొన్నారు ఆడబిడ్డలకు చీరలతోపాటు అనేక సంక్షేమ పథకాలు అందించడంలో ఎన్టీఆర్ స్ఫూర్తి ఉంద ని బలహీన వర్గాలు పాలకులుగా మారడం వెనక అన్నగారి సహకారం ఉంద ని అన్నారు పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి పేదలు ఆత్మ గౌరవంతో బ్రతికే అవకాశం కల్పించిన ఘనత ఎన్టీఆర్ ది మా ప్రభుత్వం తీసుకునే ప్రతీ నిర్ణయాల్లో ఇందిరమ్మ, ఎన్టీఆర్ స్ఫూర్తి కనిపిస్తుంద ని అన్నారు ఇందిరమ్మ ఒక తరం అయితే.. ఎన్టీఆర్ ఒక శకం..ఆ ఇద్దరి స్ఫూర్తితో ప్రజా పాలన అందిస్తున్నాం అన్నగారు ఆనాడు ఆడబిడ్డలకు కల్పించిన హక్కుల స్ఫూర్తిగా కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులు చేయాలనే ప్రయత్నం చేస్తున్నాం అని అన్నారు రైతును రాజును చేయడమే లక్ష్యంగా మా ప్రభుత్వం పనిచేస్తుంది ఆనాడు రాజీవ్ గాంధీ గారు స్థానిక సంస్థల్లో ఆడబిడ్డలకు రిజర్వేషన్ కల్పిస్తే అమలు చేసిన ఘనత ఎన్టీఆర్ ది అని అన్నగారి స్ఫూర్తితోనే నిరుపేదలకు టికెట్లు ఇచ్చి గెలిపించుకున్నాం మా ప్రభుత్వం వచ్చాక మొదటి ఏడాదిలోనే 65 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం అని తెలిపారు మహిళల కోసం 60 వేల కోట్లు ఖర్చు చేశాం ఉపఎన్నికల్లో మీ అందరూ అండగా ఉండటం వల్లే ప్రజా పాలన ముందుకు సాగుతోంద ని భవిష్యత్ లోనూ మీ సహకారం ఇలాగే కొనసాగాలి 2034 వరకు ప్రజా ప్రభుత్వానిదే అధికారం హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం అని అన్నారు 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నాం అని ప్రపంచ దిగ్గజ కంపెనీలను ఫ్యూచర్ సిటీకి తీసుకొస్తాం యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తాం అని చెప్పారు

# సందీప్ వంగా సినిమాల్లో హీరోయిన్స్ గ్లామర్‌కే పరిమితం కాదు : దర్శకుడు హేమంత్ మధుకర్

సందీప్ వంగా దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా 'స్పిరిట్' తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. ఇటీవలే ఈ సినిమా షూటింగ్‌లో త్రిప్తి డిమ్రీ జాయిన్ అయ్యారు. అయితే ఆమె పాత్ర గ్లామర్‌కే పరిమితం అవుతుందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో మరో డైరెక్టర్ హేమంత్ మధుకర్ స్పందిస్తూ.. సందీప్ వంగా సినిమాల్లో హీరోయిన్ క్యారెక్టర్లు చాలా బలంగా ఉంటాయని అన్నారు. త్రిప్తి పాత్ర ప్రేక్షకులను కచ్చితంగా ఆశ్చర్యపరుస్తుందని పేర్కొన్నారు.



"సందీప్ రెడ్డి వంగా మహిళా పాత్రలను రాసే విధానాన్ని ప్రేక్షకులు తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. ఆయన సినిమాల్లోని కొన్ని ఇంటిమేట్ సీన్స్ చూసి, హీరోయిన్‌కు కేవలం గ్లామర్ పాత్రలే ఇస్తారని అనుకుంటారు. కానీ మీరు నిశితంగా పరిశీలిస్తే.. సందీప్ మహిళలకు చాలా బలమైన, వైవిధ్యమైన పాత్రలను ఇస్తారు. 'అర్జున్ రెడ్డి' సినిమాలో శాలిని పాండే పాత్రను చూస్తే.. ఆమె ఎక్కువగా సింపుల్ కాస్ట్యూమ్స్‌లోనే కనిపిస్తూ చాలా హోమ్లీ ఇమేజ్‌తో ఉంటుంది. కానీ ఆ క్యారెక్టర్‌లో ఎంతో ఎమోషన్ ఉంది. అలాగే 'యానిమల్' సినిమాలో రష్మిక పాత్రను గమనిస్తే.. భర్తకు, కుటుంబానికి మధ్య జరిగే ఘర్షణలను తట్టుకునే ఒక బలమైన భార్యగా చూపించారు. 'యానిమల్' హీరో సెంట్రిక్ ఫిల్మ్ అయినప్పటికీ రష్మిక తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు" అని హేమంత్ అన్నారు.

"హీరో, హీరోయిన్, విలన్.. ఇలా అందరి పాత్రలను సమానంగా, పవర్‌ఫుల్‌గా రాయడంపైనే సందీప్ వంగా దృష్టి పెడతారు. ఇక 'స్పిరిట్' సినిమాలో దీపికా పదుకొణె స్థానంలో త్రిప్తి వచ్చారనే వార్తలను నేను పట్టించుకోను. ఈ రోజుల్లో దర్శకులు వారు రాసుకున్న పాత్రకు ఎవరు సరిపోతారో చూసి ఎంపిక చేసుకుంటారు. త్రిప్తి కచ్చితంగా అందరి అంచనాలను అందుకుంటారని నేను నమ్ముతున్నాను" అని హేమంత్ అన్నారు.

# నెట్‌ఫ్లిక్స్‌లోకి వచ్చేసిన ధనుష్ కర




కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన లేటెస్ట్ హీస్ట్ థ్రిల్లర్ మూవీ 'కర' తాజాగా ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. విఘ్నేష్ రాజా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం థియేటర్లలో విడుదలైనప్పటికీ ఆశించిన స్థాయిలో ప్రేక్షకాదరణ పొందలేకపోయింది. మంచి అంచనాల మధ్య రిలీజ్ అయిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మాత్రం పెద్దగా ప్రభావం చూపించలేకపోయింది. ఇప్పుడు ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ నెట్‌ఫ్లిక్స్‌లో డిజిటల్ స్ట్రీమింగ్ జరుపుకుంటుంది. తమిళంతో పాటు తెలుగు, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో ఈ సినిమా అందుబాటులోకి వచ్చింది. అలాగే ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్‌తో కూడా స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్లలో మిస్ అయిన ప్రేక్షకులు ఇప్పుడు ఓటీటీలో ఈ సినిమాను వీక్షించే అవకాశం దక్కింది.

'కర' సినిమాలో ధనుష్ తనదైన స్టైల్‌లో ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకునే ప్రయత్నం చేశాడు. హీస్ట్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కిన ఈ చిత్రంలో సస్పెన్స్, యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్‌ను మిళితం చేస్తూ దర్శకుడు విఘ్నేష్ రాజా కథను రూపొందించారు. అయితే కథనం నెమ్మదిగా సాగడం, స్క్రీన్‌ప్లే ప్రేక్షకులను పూర్తిగా ఎంగేజ్ చేయలేకపోవడం వంటి కారణాలతో థియేటర్లలో ఈ సినిమా ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయిందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ చిత్రంలో 'ప్రేమలు' ఫేమ్ మమితా బైజు హీరోయిన్‌గా నటించింది. ధనుష్‌తో ఆమె కెమిస్ట్రీ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే ప్రముఖ నటులు సూరజ్ వెంజరామూడు, కేఎస్ రవికుమార్, జయరామ్ కీలక పాత్రల్లో కనిపించారు. వీరి నటనకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది. ముఖ్యంగా థ్రిల్లింగ్ సన్నివేశాల్లో ఆయన సంగీతం సినిమాకు మరింత ఉత్కంఠను తీసుకువచ్చింది.




## ఈ ప్రయాణంలో మీకు మీరే స్నేహితులు

కళా రంగమే కాదు.. మీరు ఎంచుకున్న ఏ ప్రపంచంలోనైనా మీ ప్రయాణం వ్యక్తిగతమైనదే అంటోంది కథానాయిక ఐశ్వర్య రాయ్. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె చిత్రపరిశ్రమలో రాణించాలనుకున్నప్పుడు వ్యక్తిత్వానికి ఇవ్వాల్సిన ప్రాధాన్యత గురించి తన అభిప్రాయాన్ని పంచుకుంది. "నటిగా ఇప్పటికీ ప్రతిరోజు కొత్తగానే భావిస్తాను. సృజనాత్మకతతో కూడిన ఈ ప్రపంచంలో మనల్ని మనం వెతుక్కునే నిరంతర ప్రయాణం ఇది. అలాంటిది ఎవరికో సలహాలు ఇచ్చేంత గొప్ప స్థానంలో నేను ఉన్నానని అనుకోను. ప్రేక్షకులు నాపై చూపే ప్రేమ, ఆదరాభిమానాలకు ఎల్లప్పుడూ కృతజ్ఞురాలినే. కానీ, కళా రంగమే కాదు.. ఎంచుకున్న ఏ ప్రపంచంలోనైనా మీ ప్రయాణం వ్యక్తిగతమైనది. మీ అనుభవాలే మీకు జీవితంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోగలరో తెలుసుకునేందుకు సహాయపడతాయి. ఎందుకంటే ఒక్కొక్కరిది ఒక్కో రకమైన దృష్టి కోణం. నేను చెప్పాలని అనుకున్నదల్లా ఒక్కటే.. ఇప్పుడున్న పరిస్థితుల్లో మీ చుట్టూ ఏం జరుగుతుందో మీరు ఊహించలేరు. ప్రతి విషయాన్ని ఒక ప్రణాళికతో కృత్రిమంగా చేయడానికే ఎక్కువ మంది ఇష్టపడుతున్నారు. నిజమో కాదో తెలుసుకునేలోపే అంతా జరిగిపోతుంది. యువతరం ఇలాంటి వాటిని చూసి పక్కదారి పట్టకూడదు. బయటకు వెళ్లండి. మీ అభిరుచిని తెలుసుకోండి. మీ నిర్ణయాలతో నిజాయతీగా మెలగండి. ఆ ప్రయాణంలో మీకు మీరే మంచి స్నేహితులుగా నిలబడాలి. ఈ నకిలీ ప్రపంచంలో ఫన్, మ్యాజిక్‌లతో పాటు ఒక వ్యక్తి ఏం చేయగలడో అనే వాటిని అన్వేషించేడంలో ఆనందం ఉండదు. ముందు సజీవంగా ఉండి జీవితాన్ని అర్థం చేసుకోవాలి. ఆ తర్వాత ఆ అనుభూతిని మీ కళలోకి తీసుకురావాలి. మీరు ఎవరనే దానికి నిజాయతీగా ఉండండి. అలానే నిత్య విద్యార్థిగా ఉంటూ మీతో మీరు నిజాయతీగా ఉండండి. సొంత అనుభవాలే మిమ్మల్ని ఒక మంచి నటుడిగా తీర్చిదిద్దుతాయి. వాటన్నింటినీ స్వీకరిస్తూ మీ ప్రయణాన్ని సాగించాలి. మిగిలినవన్నీ జరగాల్సిన సమయానికి అవే జరిగిపోతాయి, రావాల్సినవి వస్తాయి" అని చెప్పింది.

## ఇదంతా పబ్లిసిటీ కోసం కాదు!

వేరే పరిశ్రమకి వెళ్లినప్పుడు అక్కడి స్థానిక భాష మాట్లాడటం చాలా ముఖ్యమని, ఇదంతా పబ్లిసిటీ కోసం కాదని అంటోంది అందాల తార శ్రీలీల. భాషతో సంబంధం లేకుండా ప్రేక్షకుల్ని అలరించే ఈ భామ.. తన డ్యాన్స్‌తో కుర్రకారుని ఉర్రూతలూగిస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈమె వివిధ ప్రాంతాల ప్రేక్షకులతో కనెక్ట్ అవ్వడం గురించి మాట్లాడింది. "నా విషయానికొస్తే... నేను ప్రతి భాషను గౌరవిస్తాను. పలు చిత్రపరిశ్రమల్లో అవకాశాలు అందుకుంటూ పనిచేస్తున్నా... కాబట్టి ఒక ప్రాంతానికి వెళ్లినప్పుడు తప్పకుండా అక్కడి భాషలోనే మాట్లాడతా. ఆ ప్రదేశానికి, అక్కడి భాషకు, ప్రజలకు ఇచ్చే గౌరవం అది. సినీతారలకు, ప్రేక్షకులకు మధ్య భాష ఒక భావోద్వేగ వారధిలాగా ఉంటుంది. అందుకే ప్రచార కార్యక్రమాల్లో స్థానిక భాషల్లో మాట్లాడటం వల్ల వారి మధ్య దూరం తగ్గుతుందనేది నా అభిప్రాయమ"ని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె హిందీలో కార్తిక్ ఆర్యన్‌తో ఓ ప్రేమకథా చిత్రంతో పాటు ధనుష్ నటిస్తున్న మరో సినిమాలో నాయికగా నటిస్తుంది.



# సింగిల్ మదర్‌గా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా

## మాజీ మిస్ యూనివర్స్ సుస్మితా సేన్

24 ఏళ్ల వయసులో పెద్ద కుమార్తె రెనీని దత్తత తీసుకున్నప్పుడు ఎదుర్కొన్న విమర్శలను, ఇబ్బందులను బాలీవుడ్ నటి, మాజీ మిస్ యూనివర్స్ సుస్మితా సేన్ తాజాగా గుర్తుచేసుకుంది. ఒక సింగిల్ మదర్‌గా తల్లి కావాలనే తన నిర్ణయం వల్ల కెరీర్ ముగిసిపోతుందని అందరూ భావించారని, చివరికి తన మేనేజర్ కూడా తనను వదిలేసి వెళ్లిపోయాడని ఆమె పేర్కొన్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సుస్మితా సేన్ మాట్లాడుతూ.. 'నేను రెనీని దత్తత తీసుకున్నప్పుడు నా మేనేజర్ నన్ను వదిలి పారిపోయాడు. 'నీకు కెరీర్ పట్ల సీరియస్ నెస్ లేదు.. 24 ఏళ్లకే తల్లి అయిన వ్యక్తికి నేను మేనేజర్‌గా ఉండలేను' అని చెప్పాడు. అంతేకాదు, ఇకపై నాకు హీరోయిన్‌గా అవకాశాలు రావని, కేవలం క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గానే మిగిలిపోతానని చాలామంది హెచ్చరించారు అని సుస్మితా చెప్పుకోచ్చింది. అయితే తనకు పరిశ్రమ నుంచి ఎలాంటి మద్దతు లభించనప్పటికీ, మాతృత్వమే తనను మరింత బలోపేతం చేసిందని సుస్మితా చెప్పారు. కూతురు వచ్చిన తర్వాతే నా కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్ సినిమాలు ఇచ్చాను. రెనీని దత్తత తీసుకున్న తర్వాత 'ఆంఖే', 'మై హూ నా', 'మైనే ప్యార్ క్యూ కియా' వంటి సూపర్ హిట్ చిత్రాల్లో నటించాను. ఇటీవలి కాలంలో 'ఆర్య' వెబ్ సిరీస్, 'తాలి' బయోపిక్‌లతో డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై కూడా తన నటనతో అలరించాను అంటూ సుస్మితా చెప్పుకోచ్చింది. ఇక సుస్మితా



సేన్ జీవితంలో మాతృత్వానికి ఎప్పుడూ మొదటి స్థానమే ఉంటుంది. 2010లో ఆమె 'అలీషా' అనే మరో అమ్మాయిని కూడా దత్తత తీసుకున్నారు. వీరిద్దరితో కలిసి తనదైన ఒక అందమైన ప్రపంచాన్ని నిర్మించుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. సుస్మితా పెద్ద కుమార్తె రెనీ కూడా ప్రస్తుతం యాక్టింగ్ రంగంలోకి అడుగుపెట్టారు. భయం లేకుండా, ఒదిగి ఉండటాన్ని తన తల్లి నుంచే నేర్చుకున్నానని రెనీ పలు సందర్భాల్లో చెప్పారు. 1994లో మిస్ యూనివర్స్ కిరీటాన్ని గెలుచుకున్న తొలి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించిన సుస్మితా సేన్, ఆ తర్వాత తన వ్యక్తిగత నిర్ణయాలపై వచ్చిన విమర్శలను ఏమాత్రం లెక్కచేయకుండా, అనుకున్నది సాధించి ఎందరికో ఆదర్శంగా నిలిచారు.

# బండారుగూడెంలో టిడిపి ఉపాధ్యక్షుడు మాణిక్యాల రావు జన్మదిన వేడుకలు



బండారుగూడెం, మే 28: జనసముద్రం ప్రతినిధి సురేష్

బండారుగూడెం టిడిపి ఉపాధ్యక్షుడు మాణిక్యాల రావు జన్మదిన వేడుకలు గురువారం గ్రామంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామంలో పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఉపాధ్యక్షుడి హోదాలో మాణిక్యాల రావు నిరంతరం కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా స్థానిక నాయకులు పేర్కొన్నారు. అందరితో కలుపుగోలుగా ఉంటూ, నియోజకవర్గ స్థాయి నాయకులతో సమన్వయం చేసుకుంటూ పార్టీని ముందుకు నడిపిస్తున్న ఆయన కార్యాచరణ అభినందనీయమని కొనియాడారు.

రానున్న రోజుల్లో ఆయన రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, పార్టీ శ్రేణుల మద్దతు ఎల్లప్పుడూ ఆయనకు ఉంటుందని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బండారుగూడెం గ్రామ కమిటీ సభ్యులు, తెలుగు యువత ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు మిత్రబృందం పాల్గొన్నారు.

# యువత సంతోషంగా ఉండాలి

- మద్యపానం, ధూమపానం నుంచి దూరంగా ఉండాలి:
- జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిట్టం మురళి



జనసముద్రం న్యూస్ :అనంతగిరి :మే 29

యువత ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలంటే మద్యపానం మరియు ధూమపానం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు చిట్టం మురళి అన్నారు. ఎగువ శోభ పంచాయతీ పరిధిలోని హేక్టగూడ గ్రామంలో క్రీడాకారులు మరియు యువతతో ఆయన ప్రత్యేకంగా సమావేశమై మాట్లాడారు.


ఈ సందర్భంగా చిట్టం మురళి మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తు అని అన్నారు. యువత తమ సమయాన్ని క్రీడలు, విద్య మరియు సామాజిక సేవ వంటి మంచి పనుల కోసం వినియోగించుకోవాలని సూచించారు. మద్యపానం, ధూమపానం వంటి అలవాట్లు యువత ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా కుటుంబాల భవిష్యత్తును కూడా దెబ్బతీస్తాయని ఆయన అన్నారు. అందువల్ల యువత ఈ చెడు అలవాట్లకు పూర్తిగా దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని కోరారు.

గ్రామాల్లో క్రీడలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని, యువత క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ కూడా నేర్చుకుంటారని చిట్టం మురళి పేర్కొన్నారు. హేక్టగూడ గ్రామ యువకులు క్రీడలలో చురుకుగా పాల్గొనడం ఆనందదాయకమని, భవిష్యత్తులో వారు మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యదర్శి బొంజోబాబు కూడా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ యువత మంచి మార్గంలో నడిస్తే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామ యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలు, చదువులో ముందుకు సాగాలని ఆయన ప్రోత్సహించారు.

ఈ సమావేశంలో హేక్టగూడ గ్రామానికి చెందిన క్రీడాకారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యువతతో స్నేహపూర్వకంగా మాట్లాడిన చిట్టం మురళి వారికి భవిష్యత్తులో క్రీడలు మరియు విద్యలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# బక్రీద్ సందర్భంగా పోలీసుల బందోబస్తు



జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు మే 29

బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మిగనూరు పట్టణంలో విస్తృత భద్రతా చర్యలు చేపట్టాలని డి.ఎస్.పి. భార్గవి, టౌన్ సీఐ కంబగిరి రాముడు అధికారులను ఆదేశించారు.

పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.

జిల్లాలోని ప్రధాన మసీదులు, మదరసాలు, ఈద్గాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని, సున్నిత ప్రాంతాల్లో నిఘాను మరింత బలోపేతం చేయాలని డి ఎస్పీ భార్గవి ఆదేశించారు. బీట్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు మొబైల్ పెట్రోలింగ్‌ను ముమ్మరం చేసి ప్రజల్లో భద్రతాభావం కల్పించాలని పేర్కొన్నారు.

అపోహలు, ఉద్రిక్తతలకు తావివ్వకుండా స్థానిక స్థాయిలో సమన్వయం కొనసాగించాలని సూచించారు. సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ తదితర వేదికల్లో అభ్యంతరకర పోస్టులు, విద్వేషపూరిత సందేశాలు పంపిణీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసులు 24 గంటలు సోషల్ మీడియా గ్రూపులను పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు.

పండుగ సందర్భంగా రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వాహన రాకపోకలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. జంతు వధశాలల (చిన్న, పెద్ద కమేళాలు) వద్ద పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల్లో ఎలాంటి అంతరాయం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

త్యాగం, సహనం, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పర్వదినాన్ని ఎమ్మిగనూరు పట్టణ ప్రజలు శాంతి సామరస్యాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు..

# పరస్పర సహకారానికి నిలువెత్తు ఉదాహరణ సూరారం గ్రామం

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు





ఎల్కతుర్తి, మే 28 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని సూరారం గ్రామంలో గురువారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బచ్చు శ్రీధర్‌రావు, గ్రామ శాఖ మహిళ అధ్యక్షురాలు బాషబోయిన రామ, సింగనబోయిన రాములు, సింగనబోయిన కోమల కుమారస్వామి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బచ్చు శ్రీధర్‌రావు మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగం, విశ్వాసం, మానవతా విలువలకు ప్రతీక అని అన్నారు.

ప్రవక్త ఇబ్రాహీమ్ గారి త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఈ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని తెలిపారు. సమాజంలో సోదరభావం, ప్రేమ, ఐక్యత పెంపొందించేందుకు ఇటువంటి పండుగలు దోహదపడతాయని పేర్కొన్నారు.

ఏఎంసీ డైరెక్టర్ మాట్లాడుతూ మండలంలోనే ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో నివసిస్తున్న గ్రామంగా సూరారం ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. గ్రామ ప్రజలందరూ పరస్పర సహకారంతో అన్ని పండుగలను ఆనందంగా జరుపుకోవడం అభినందనీయమని అన్నారు.

మండలంలోని ముస్లిం సోదర సోదరీమణులందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ బచ్చు బాబురావు, గ్రామశాఖ మాజీ అధ్యక్షులు మొలుగూరి భాస్కర్, మాజీ ఉపాధ్యక్షుడు ఇరువాల సాంబయ్య, సీనియర్ నాయకులు భాషబోయిన వీరప్ప, కుర్ర ప్రకాష్ గౌడ్, చల్లూరి వేణు, పొలాటి వేణుగోపాల్‌రావు, తిరుమల్‌రావు, వేముల రాజు, ఇర్వాల ఛత్రపతి, గోసిక రవి, గోసిక తిరుపతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు సభకు ఉత్సాహంగా తరలి వెళ్తున్న తెలుగు తమ్ముళ్లు

## దుంబరి శ్యామ్ రాకతో పసుపు శ్రేణుల్లో నూతన ఉత్సాహం



జనసముద్రం న్యూస్ :అనంతగిరి : మే 29

అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో మహానాడు వేడుకల సందడి నెలకొంది. మండల యువత అధ్యక్షులు దుంబరి శ్యామ్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత మహానాడు కార్యక్రమానికి తరలి వెళ్లారు. మండల కేంద్రం అంబేద్కర్ విగ్రహం నుంచే పసుపు జెండాలతో, నినాదాలతో కార్యకర్తలు ఉత్సాహంగా బయలుదేరి పార్టీ పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు.

ఈ సందర్భంగా యువత అధ్యక్షులు దుంబరి శ్యామ్ మాట్లాడుతూ, మహానాడు అనేది తెలుగుదేశం పార్టీకి కేవలం ఒక సమావేశం మాత్రమే కాకుండా పార్టీ భవిష్యత్ కార్యాచరణకు మార్గదర్శకంగా నిలిచే వేదిక అని పేర్కొన్నారు.

పార్టీ అధినేతల సందేశాలను గ్రామస్థాయికి తీసుకెళ్లి ప్రజలకు మరింత చేరువ కావడానికి యువత ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. యువత, మహిళలు, సీనియర్ నాయకులు ఒకే వేదికపై ఐక్యంగా నిలబడటం పార్టీ బలాన్ని మరింత పెంచుతుందని అన్నారు.

దుంబరి శ్యామ్ రాకతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం కనిపించిందని నాయకులు తెలిపారు. మహానాడు కార్యక్రమానికి బయలుదేరే ముందు మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు సమావేశమై నాయకులకు ఘన స్వాగతం పలికారు. ర్యాలీ చేస్తూ, నినాదాలు, పసుపు కండువాలతో మండల కేంద్రం సందడిగా మారింది. యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భీమరాజు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడాలని, గ్రామ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ సీనియర్ నాయకురాలు బూర్జ లక్ష్మి మాట్లాడుతూ, మహిళలు కూడా రాజకీయాల్లో చురుకుగా పాల్గొని పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.

అలాగే బింపోల్ శివ, పార్లమెంట్ ఉపాధ్యక్షులు పాంగి రవీంద్ర, పార్లమెంట్ అధికార ప్రతినిధి పాంగి రాధిక, నాయకులు రంజిత్, మధు, దయనిధి, జంపరంగి దేముడు తదితరులు మాట్లాడుతూ మహానాడు ద్వారా పార్టీకి మరింత బలం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మండలంలోని పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మండలపంచాయతీనాయకులు, యువ నాయకులు, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని పార్టీ ఐక్యతను ప్రదర్శించారు. మహానాడుకు వెళ్తున్న సందర్భంగా నాయకులు పార్టీ జెండాలను ఊపుతూ నినాదాలతో ముందుకు సాగడం స్థానికంగా ఆకట్టుకుంది.

కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

# త్యాగానికి, సహనానికి ప్రతీక బక్రీద్: ముస్తాబాద్ ఈద్గాలో ఘనంగా ప్రత్యేక ప్రార్థనలు

## జామియా మస్జిద్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక అధ్యక్షుడిగా షేక్ మహబూబ్ షరీఫ్ ఎంపిక

గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్

త్యాగం, సహనం,విశ్వాసం, కరుణ, ఐక్యతకు ప్రతీక బక్రీద్ అని ముస్తాబాద్ జామియా మస్జిద్ ఇమామ్ హసీన్ ఇక్బాల్ ముస్తాబాద్ లోని ఈద్గా లో జరిగిన బక్రీద్ ప్రత్యేక ప్రార్థనల లో పాల్గొన్న ముస్లిం సోదరులనుదేశించి సందేశం ఇచ్చారు.

ఆయన తన సందేశంలో ముస్లిమ్స్ జరుపుకునే ముఖ్యమైన పండుగలలో పవిత్ర రంజాన్ తర్వాత బక్రీద్ రెండవ పండుగ అని, పేర్కొన్నారు.

"మనిషి దైవానికి ప్రీతిపాత్రుడు కావాలన్నా, తోటి మానవుల హృదయాల్లో కొలువు తీరాలన్నా త్యాగమే ఉత్తమ మార్గమని ప్రవక్త ఇబ్రహీం జీవితం చెబుతుంది. త్యాగం, సహనం, దానం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలు.. .

ప్రవక్తల అచంచలమైన దైవభక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుంది. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుంది. తమకున్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని చాటిచెప్తుంది. దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్నిస్మరించుకుంటూ ఆయన మార్గంలో నడిచి



అల్లా ఆశీస్సులు అందుకోవాలి. ప్రజలందర్నీ అల్లా సుఖశాంతులతో చూడాలి" అని తన సందేశంలో పేర్కొన్నారు ముస్లింలు ఆచరించే ఐదు ముఖ్య సూత్రాలలో తమ జీవితంలో కనీసం ఒకసారి హజ్ యాత్ర చేయడం అది ఈ బక్రీద్ నెలలోనే జరుగుతుంది.

బక్రీద్ పండుగ జరుపుకోవడానికి ముఖ్య కారణం అల్లాహ్ ఆదేశానుసారం ఇబ్రహీం తన ఏకైక పుత్రుడైన ఇస్మాయిల్‌ను బలి ఇవ్వడానికి సిద్ధపడతాడు . ఆయన త్యాగానికి మెచ్చిన అల్లాహ్ కుమారుని స్థానంలో ఒక పొట్టేలును ఉంచి బలి ఇవ్వడం జరుగుతుంది.ఆ సంప్రదాయాన్ని స్మరిస్తూ ముస్లింలు ఈ బక్రీద్ పండుగను జరుపుకుంటారు.



ఈద్గా వద్ద మస్జిద్ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు..

జామియా మస్జిద్ నూతన కమిటీ ఎన్నిక

జామియా మస్జిద్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు షేక్ హుస్సేన్ మరియు. షేక్ కరిముల్లా తెలియజేశారు .

**సభ్యుల వివరాలు**

షేక్ మహబూబ్ షరీఫ్ అధ్యక్షులు

షేక్ అబు ఇలియాజ్

ఉపాధ్యక్షులు

షేక్ ఈసా రూహుల్ల

కార్యదర్శి

కమిటీ సభ్యులుగా షేక్ పండు, షేక్ యాకూబ్ వలి , షేక్ రజాక్, షేక్ ముస్తఫా లను ఎన్నుకున్నారు

# మంత్రి కొలుసు పార్థసారథి చేతుల మీదుగా 'ధర్మచక్రం' చిత్ర ఆడియో ఆవిష్కరణ

- ఏపీ రాజకీయాల నేపథ్యంలో సామాజిక సందేశంతో తెరకెక్కిన పొలిటికల్ థ్రిల్లర్
- ల్యాప్‌టాప్ ద్వారా డిజిటల్‌గా ఆడియోను విడుదల చేసిన మంత్రి
- నోటుకు ఓటు అమ్ముకుంటే జరిగే నష్టాలను కళ్లకద్దినట్లు చూపించాం: దర్శక-నిర్మాత వెంకటరమణ పసుపులేటి

విజయవాడ: జనసముద్రం ప్రతినిధి సురేష్

ప్రస్తుత సమాజంలో ఓటు విలువను గుర్తుచేస్తూ, పూర్తి రాజకీయ నేపథ్యంలో సామాజిక సందేశంతో రూపొందుతున్న 'ధర్మచక్రం' చిత్ర ఆడియోను రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి విజయవాడలోని తన కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. వి.ఆర్.పి క్రియేషన్స్, సౌత్ ఇండియన్ ఫిలిం ఫెడరేషన్ అండ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (SIFFAA) సంయుక్త నిర్మాణంలో, ప్రముఖ దర్శక-నిర్మాత వెంకటరమణ పసుపులేటి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి



ల్యాప్‌టాప్‌లో డిజిటల్ విధానం ద్వారా చిత్ర ఆడియోను లాంచ్ చేసి, పాటలను ఆలకించారు. అనంతరం చిత్ర యూనిట్‌కు అభినందనలు తెలియజేస్తూ మంత్రి మాట్లాడారు. సమాజంలో చైతన్యాన్ని రగిల్చే కథాంశాలతో, నైతిక విలువలను పెంపొందించే విధంగా వచ్చే చిత్రాలను ప్రేక్షకులు ఎల్లప్పుడూ ఆదరిస్తారని ఆయన పేర్కొన్నారు. రాజకీయాల్లో ఓటు అనేది అత్యంత శక్తివంతమైన ఆయుధమని, అలాంటి మంచి ఇతివృత్తాన్ని ఎంచుకుని నిర్మించిన 'ధర్మచక్రం' సినిమా పెద్ద విజయం సాధించాలని, చిత్ర యూనిట్ మొత్తానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

దర్శక-నిర్మాత వెంకటరమణ పసుపులేటి మాట్లాడుతూ.. "నోటు రుచి మరిగిన వారికి పదవులిస్తే సామాన్యుడి ఓటు విలువ ఎలా పడిపోతుంది, దానివల్ల సమాజం ఎలాంటి పరిణామాలను ఎదుర్కొంటుంది అనే ప్రధానాంశాన్ని బేస్ చేసుకుని, ఏపీ రాజకీయాల నేపథ్యంలో ఈ పొలిటికల్ థ్రిల్లర్ చిత్రాన్ని తెరకెక్కించాం. ఎక్కడా రాజీ పడకుండా, ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసేలా కథ, కథనాలు ఉంటాయి. బిజీ షెడ్యూల్‌లోనూ మా విజ్ఞప్తిని మన్నించి, చిత్ర ఆడియోను విడుదల చేసిన మంత్రి కొలుసు పార్థసారథి కి ప్రత్యేక కృతజ్ఞతలు" అని తెలిపారు.

ఈచిత్రానికిరాజకిరణ్ అద్భుతమైన వైవిధ్యభరితమైన సంగీతాన్ని అందించారని, అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలాపాటలు కుదిరాయని దర్శక-నిర్మాతలు పేర్కొన్నారు. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు ముగించుకుని విడుదలకు సిద్ధంగా ఉన్న ఈ చిత్రాన్నిత్వరలోనేప్రేక్షకులముందుకుతీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు, డా కొప్పుల అశోక్ SIFFAA ప్రధాన కార్యదర్శి కొండి శెట్టి సురేష్ బాబు ఇ బాలు అసోసియేషన్ ప్రతినిధులు మరియు పలువురు ముఖ్య నాయకులు, ప్రముఖులు ఉన్నారు.

# 439 సర్వే నంబర్ పంచరాయి భూమిపై విలేకరుల సమావేశం

## పంచరాయి భూములపై అక్రమాలు

ఎల్కతుర్తి, మే 27 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో సర్వే నంబర్ 439కు సంబంధించిన పంచరాయి భూమి వివాదంపై గ్రామస్తులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కామెరా లక్ష్మణ్, గడ్డం దీప, గడ్డం సంపత్, రేణు కోట్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు. దండేపల్లి, గుంటూరుపల్లి, తిమ్మాపూర్ గ్రామాలకు చెందిన భూములపై అక్రమాలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. వక్తలు మాట్లాడుతూ, కరీంనగర్ జిల్లా ఉన్న సమయంలో కరీంనగర్ కలెక్టర్ కార్యాలయం నుండి భూములకు సంబంధించిన పత్రాలు జారీ అయ్యాయని తెలిపారు. ప్రస్తుతం హనుమకొండ జిల్లా ఏర్పడిన తరువాత కూడా తమ భూములకు సంబంధించిన హక్కులు, హద్దులు స్పష్టంగా చూపించాలని డిమాండ్ చేశారు. సుమారు 30 సంవత్సరాల క్రితం తమకు ప్రాథమిక పట్టా సర్టిఫికెట్లు, పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చారని, భూమి హద్దులు చూపించారని పేర్కొన్నారు. అయితే ఇప్పటికీ కొంతమంది రైతులకు పూర్తి స్థాయి భూమి రికార్డులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 15 గుంటల నుండి 70 ఎకరాల వరకు భూములపై



వివాదాలు ఉన్నాయని, భూములపై అక్రమ కబ్జాలు జరిగే అవకాశం ఉందని ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా అధికార యంత్రాంగం వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.

# కాంగ్రెస్ సొంతగూటికి చేరుకున్న జామ్లాతండా 4వ వార్డు మెంబర్ మాలోత్ సుజాతబాయి రమేష్ దంపతులు




**జనసముద్రం న్యూస్ మే:28 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:** ఉబ్బనపల్లి ప్రసాద్ సుజాతనగర్ మండలం జామ్లా తండా గ్రామానికి చెందిన మాలోత్ సుజాతబాయి రమేష్ దంపతులు రెండు రోజుల క్రితం సిపిఐ పార్టీలో చేరిన వారు తిరిగి సొంత పార్టీ గూడు కాంగ్రెస్ పార్టీ లో చేరారు సిపిఐ జిల్లా కార్యదర్శి సమక్షంలో పార్టీలో చేరిన సుజాత బాయి రమేష్ దంపతులు గురువారం సుజాతనగర్ మండల అధ్యక్షుడు చింతలపూడి రాజశేఖర్ ఇంటి వద్ద రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆళ్ల మురళి యూత్ కాంగ్రెస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ సమక్షంలో తిరిగి సొంత గూటికి చేరారు వ్యక్తిగత కారణాలతో పార్టీని విడినప్పటికి తిరిగి మాతృసంస్థ కాంగ్రెస్ పార్టీ లో నే కొనసాగాలని నిర్ణయించుకున్నట్టు వార్డు మెంబర్ దంపతులు ప్రకటించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్ సోసైటీ చైర్మన్ మండే హనుమంత్ రావు నాయకులు లింగం పిచ్చి రెడ్డి జామ్లతండా సర్పంచ్ నునవత్ శారద సింగభూపాలెం సర్పంచ్ వెంకన్న కార్పొరేటర్ కనుకుంట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు సంతోష్ చీమటం నాగేశ్వరావు దామెర్ల సర్వేశ్వర్ రావు మరియు తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ కీ. శే.నందమూరి తారక రామారావు 103 వా జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు




**జనసముద్రం న్యూస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్,మే 28:** మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని ఈరోజు తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా క్రి.శే .నందమూరి తారక రామారావు 103వా జన్మదిన వేడుకల సందర్భంగా 2026 జన్నారం మండల కేంద్రంలో కేకులు కట్ చేయడం పండ్లు పంపిణీకార్యక్రమం చేయడం జరిగినది. తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఆదిలాబాద్ పార్లమెంటరీ అడహక్ కమిటీ సభ్యులు పులిషెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. నందమూరి తారక రామారావు పేదలకు ఎన్నో కార్యక్రమాలు బడుగు బలహీన వర్గాలకు ఆరోజు ఉద్యోగాలు రెండు రూపాయల కిలో బియ్యం కూడు గూడు నీడ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టి పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి మండల వ్యవస్థను తయారుచేసిన మహానుభావుడు ఈ తెలుగు ప్రజలు ఎప్పుడు కూడా ఎల్లవేళలా మరిచిపోలేని రోజుగా ఈ మహానాడు కార్యక్రమం 2026 ఈ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా మన ప్రియతమ నాయకులు జాతీయ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మన జాతీయ తెలుగు దేశం పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు నారా లోకేష్ బాబు తెలంగాణ పొలిటిపిరా సభ్యులు బక్కని నరసింహులు ఈ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి ప్రసాద్ టిడిపి మండల ఉపాధ్యక్షులు గంధం పద్మారావు మండల తెలుగు యువత అధ్యక్షులు ముత్యం పెల్లి నవీన్ తెలుగు యువత యువ నాయకులు పులిశెట్టి చంద్రమౌళి సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# కన్నాపురం లో మహానాడు కార్యక్రమం , ఎన్టీఆర్ జయంతి వేడుకలు బక్రీద్ సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న

## రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు.జగదీశ్వరి, గొడవర్తి. విద్యాసాగర్




**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మే 28,**

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, పోలవరం నియోజకవర్గం లోని మహానాడు కార్యక్రమాల సందర్భంగా కన్నాపురం క్లస్టర్లో స్వర్గీయ ఎన్టీ రామారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, బక్రీద్ పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని సిద్దు ఆధ్వర్యంలో ప్రత్యేక కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమానికి కన్నాపురం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొడవర్తి. విద్యాసాగర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు.జగదీశ్వరి పాల్గొని పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచారు,కోయ్యలగూడెం మండల పార్టీ అధ్యక్షుడు పారేపల్లి రామారావు, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కాకి లక్ష్మి , కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు, అనంతరం కన్నాపురం టిడిపి నాయకులు కొవ్వాసు.జగదీశ్వరిని ఘనంగా సన్మానించారు, పార్టీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై నాయకులు ప్రసంగిస్తూ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

# కన్నాపురం లో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు, ఉపాధి హామీ శ్రామికులకు స్వీట్లు, డ్రింక్ బాటిళ్ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న

## ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు.జగదీశ్వరి, గొడవర్తి విద్యాసాగర్

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మే 28.**




ఏలూరు జిల్లా, కోయ్యలగూడెం మండలం కన్నాపురంలో టీడీపీ సీనియర్ నాయకులు గొడవర్తి. విద్యాసాగర్ ఆధ్వర్యంలో నందమూరి తారకరామారావు 103వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నాయకులు ఘన నివాళులు అర్పించారు, సుమారు 400 మంది ఉపాధి హామీ శ్రామికులకు స్వీట్ బాక్స్‌లు, డ్రింక్ బాటిళ్లను పంపిణీ చేశారు, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి పాల్గొన్నారు,ఎన్టీఆర్ ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని నాయకులు కొనియాడారు, టౌన్ ప్రెసిడెంట్ బొమ్మ రామగంటలయ్య, ఏపూరి.నగేష్ ,మడకం.వెంకటేశ్వరరావు, చిన్నబాబు, కాగితాల. గణపతి, షేక్ బాజీ, సరికుప్పల.వినోద్, ఈడ్పుగంటి.మనోహర్ చౌదరి, చాపల.విజయ్ కుమార్, బి.స్వామి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గన్నవరం నియోజకవర్గంలో వైభవంగా డిజిటల్ మహానాడు - 2026 కార్యక్రమాలు

- ప్రసాదంపాడు, అంబాపురం క్లస్టర్ల పరిధిలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, పరిశీలకులు మన్నవ మోహన కృష్ణ
- ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నేతలు
- మహిళా రిజర్వేషన్ బిల్లును, డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ పార్టీ తీరుపై ఎమ్మెల్యే యార్లగడ్డ ధ్వజం
- బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్
- చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా లేకుండా చేయాలని కుట్ర పన్నిన జగన్ మోహన్ రెడ్డి, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఆ హోదా అడుగుతున్నారని ప్రశ్న
- జగన్ తన పాదయాత్రను అమరావతి నుంచే ప్రారంభిస్తే అక్కడ జరిగిన అభివృద్ధిని కళ్లతో చూడవచ్చు : యార్లగడ్డ








**గన్నవరంజనసముద్రం ప్రతినిధి సురేష్**

గన్నవరం నియోజకవర్గం ప్రసాదంపాడు క్లస్టర్-2, అంబాపురం క్లస్టర్-1 పరిధిలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డిజిటల్ మహానాడు - 2026 కార్యక్రమాల్లో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, మహానాడు గన్నవరం నియోజకవర్గ పరిశీలకులు మన్నవ మోహన కృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి, ఇందిరా గాంధీ వంటి ప్రధానులను, ప్రతిభా పాటిల్ వంటి రాష్ట్రపతిని అందించిన కాంగ్రెస్ పార్టీ నేడు మహిళా రిజర్వేషన్ బిల్లును, డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకించడం బాధాకరమన్నారు. గతంలో రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు డీలిమిటేషన్ రొటేషన్ ప్రతిపాదించగా, నంది ఎల్లయ్య వంటి ఏపీ ఎంపీల విన్నపం మేరకు మార్పులు చేశారని గుర్తు చేశారు. నేడు కాంగ్రెస్ తన పూర్వ నాయకుల ఆశయాలకు తిలోదకాలు ఇచ్చిందని విమర్శించారు. టీఎంసీ, డీఎంకే వంటి పార్టీలు కూడా గత ప్రభుత్వాల పథకాలను అడ్డుకోకపోయినా, మహిళా బిల్లును అడ్డుకోవడంతో ప్రజలు వారిని తిరస్కరించారని పేర్కొన్నారు. 1984లో ఇందిరా గాంధీ మరణం తర్వాత దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీచినా, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం 42 స్థానాలకు గాను 36 ఎంపీ స్థానాలు గెలుచుకుని తెలుగుదేశం పార్టీ దేశంలోనే ప్రధాన ప్రతిపక్షంగా అవతరించి చరిత్ర సృష్టించిందని గుర్తుచేశారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించిన ఎన్టీఆర్ చిరస్మరణీయుడని కొనియాడారు.

ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించడం వల్లే బడుగులకు రాజ్యాధికారం దక్కిందని అన్నారు.

2019లో తాను కేవలం 270 అతి తక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయానని మళ్లీ తనను ఆదరించి రామవరప్పాడులో 6000 పైగా, ప్రసాదంపాడులో 5500 పైగా భారీ మెజారిటీ ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రాంత మహిళలు సభ్యత్వ నమోదులో ముందుండి పార్టీని నడిపించారని అభినందించారు. గత ఎమ్మెల్యే పదేళ్లు అధికారంలో ఉన్నా, తన ఆఫీస్ ఎదురుగా ఉన్న సీహెచ్‌సీ సెంటర్‌ను కూడా పట్టించుకోకుండా గాలికి వదిలేశారని విమర్శించారు. తాను నాలుగు కోట్ల సీఎస్ఆర్ నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తున్నానని చెప్పారు.

హాస్పిటల్స్, గుడులు, బడులు పట్టించుకోకుండా, దావోజిగూడెం రోడ్డు, గన్నవరం సెంటర్ రోడ్లను కూడా నిర్మించకుండా కేవలం అరాచకాలతో నియోజకవర్గాన్ని భయభ్రాంతులకు గురిచేశారని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడుకు ప్రతిపక్ష హోదా లేకుండా చేయాలని కుట్ర పన్నిన జగన్ మోహన్ రెడ్డి, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ప్రతిపక్ష హోదా అడుగుతున్నారని ప్రశ్నించారు. జగన్ తన పాదయాత్రను అమరావతి నుంచే ప్రారంభించాలని, అప్పుడే అక్కడ జరిగిన అభివృద్ధిని ఆయన కళ్లతో స్వయంగా చూడొచ్చని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్న వెంకన్న నిత్యాన్నదానానికి విరాళం.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 28 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి గురువారం విజయవాడ వాస్తవ్యులు సోలా దుర్గారావు దంపతులు రూ. 2,00,000/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో చెక్కు ద్వారా జమ చేశారు.

దేవస్థానం సూపర్నెంట్ ఐ వి. రామారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.



దాతకు బాండును అందజేస్తున్న సూపర్నెంట్ ఐ.వి రామారావు.

# చిన్న వెంకన్న నిత్యాన్నదానానికి విరాళం

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 28 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వతనిత్యాన్నదానపథకానికిగురువారం విజయవాడ వాస్తవ్యులు చలసాని సుజాతకుటుంబసభ్యులురూ. 1,00,116 విరాళాన్ని ఆలయ కార్యాలయంలో చెక్కు ద్వారా జమ చేశారు.

దేవస్థానం ఈవో వేంద్ర త్రినాథరావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.



దాతకు బాండును అందజేస్తున్న ఈవో వేంద్ర, త్రినాథరావు.

# ఎన్టీఆర్ జయంతి సందర్భంగా కేక్ కటింగ్



**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 28;** మాచర్ల పట్టణంలోని రామ టాకీస్ థియేటర్లో కోస్టర్ -04 హైబ్రిడ్ డిజిటల్ మహానాడు కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా, కేక్ కటింగ్ జరిగింది.

ఈకార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు తాటిశెట్టి మురళీమోహన్, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయులు, యువ నాయకుడు జూలకంటి గౌతమ్ రెడ్డి, సయ్యద్ అన్వర్, సంభోజు వేణు పాల్గొన్నారు.

# మహానాడు లో ఎన్టీఆర్ కి నివాళి అర్పించిన పోలూరి




**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 28;** మాచర్ల పట్టణంలో జరుగుతున్న డిజిటల్ మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న మాచర్ల మాజీ మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయనందమూరితారకరామారావు విగ్రహానికి జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# డిజిటల్ మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న యొనుముల కేశవరెడ్డి




**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, మే 28 ;** పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని రామాటాకీస్ థియేటర్లో లో 2వ రోజైనగురువారంనాడు జరిగినటువంటి మహానాడు కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, బూత్ ఇంచార్జ్ లు, క్లస్టర్ల లతో కలిసి మాచర్ల నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు యెనుముల కేశవరెడ్డి పాల్గొన్నారు.

# బెంగళూరు మదనపల్లి హైవేలో బుల్లెట్ యాక్సిడెంట్లో దుర్మరణం చెందిన నిమ్మనపల్లి యువకుడు




**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 28 మే :-** బెంగళూరు నుంచి రాయల్ ఎన్ఫీల్డ్ బుల్లెట్లో స్వగ్రామానికి బయలుదేరి హెచ్ క్రాస్ మరియు కైవారం మధ్యలో టీవీఎస్ ఎక్సెల్ పై ఒక వృద్ధుడు అడ్డు రావడంతో బుల్లెట్ పై ప్రయాణిస్తున్న వెర్రి హరీష్ (26) అదుపుతప్పి రోడ్డుపై పడి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన గురువారం నేడు ఉదయం 7:00 సమయంలో జరిగింది. మృతుడి తల్లిదండ్రులకు ఒకే కొడుకు కావడంతో అల్లారు ముద్దుగా పెంచుతున్న కొడుకు దుర్మరణం చదవడంతో తల్లిదండ్రులు బోరునరోదిస్తున్నారు. చింతామణి రూరల్ పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చింతామణి గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు.

# మహానాడు లో పాల్గొన్న గౌతమ్ రెడ్డి, రాజారత్నం



**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 28;** పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో రెండవ రోజైన గురువారం జరిగిన డిజిటల్ మహానాడు కార్యక్రమంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయులు, యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి తో కలిసి మాచర్ల నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి చల్లా రాజారత్నం పాల్గొన్నారు.

# ఓక పవిత్రమైన ఆధ్యాత్మిక కార్యక్రమే గిరిప్రదక్షిణ

- గిరి ప్రదక్షిణతో అనేక ఉపయెగాలు.
- ఘనంగా కుందుర్పిలో గిరి ప్రదక్షిణ.
- కుందుర్పమ్మ ఆలయంలో పౌర్ణమి రోజున విశేష పూజలు.
- భక్తులు ఆధ్వర్యంలో ఐదవ గిరిప్రదక్షిణ.
- అధిక ఉష్ణోగ్రతను అదిగ మించి 4గంటలు పాటు పాల్గొన్న భక్తులు.





**కుందుర్పి ,మే,28, జన సముద్రం న్యూస్:**
తమళ నాడులోని పేరు మెసిన దివ్యమైన క్షేత్రంమైన ఆరుణచల పరమేశ్వర గిరి ప్రదక్షిణ తరహాలో కుందుర్పిలో గిరి ప్రదక్షిణ అంటే ఒక పవిత్రమైన ఆధ్యాత్మిక కార్యక్రమం అని ఆలయ ధర్మకర్త సత్యనారాయణ శాస్త్రి పేర్కొన్నారు. శని వారం పౌర్ణమి రోజున సందర్భంగా మండల కేంద్రము అయిన కుందుర్పిలో 6వ , కుందుర్పమ్మ గిరి ప్రదక్షిణ కార్యక్రమం భక్తులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేసవి కాలం దృష్ట్యా సుమారు 40 డిగ్రీల అధిక ఉష్ణోగ్రత నెలకొన్న భక్తులు భక్తిభావంతో అధిగమించి నాలుగు గంటలు పాటు ఈ గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తొలత కుందుర్పమ్మకు అభిషేకం,మహ మంగళ హరతి ,వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ విశేష పూజలు చేపట్టారు.అనంతరం మేళతాళాలతో తప్పేట్టు మెదుతో , వీరభద్ర, కోటలక్ష్మీ నరసింహ, ఆంజన్న,బసవన్న, చంద్రమలేశ్వర, కోదండ రామ, కాలభైరవుడు, నీలకంఠ, లక్ష్మీ వెంకటేశ్వర, బోమ్మలనాయుడేశ్వర,మారేమ్మ, ముత్యాలమ్మ, గుమ్మటం శివాలయం,మండ్లీచెరువు మల్లికార్జున, స్వామి ఆలయం కు రహదారీ గూండా ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. భక్తులు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నియమనిష్టితో భక్తి గేయాలు ను అలపిస్తు భజనలు చేస్తూ ఈ కార్యక్రమం మందుకు కొనసాగింది. కాషాయ రంగు జెండాలను చేత ఫట్టి జై శ్రీరామ్,జై కుందుర్పమ్మ కుందుర్పమ్మ,జై పరమేశ్వర ,జైపార్వతి మాత జైచిరంజీవా, నామస్మరణతో ప్రదక్షిణ కార్యక్రమం దద్దరిల్లింది. ఈ కార్యక్రమానికి భక్తులు ప్రజలు నుంచి విరివిగా పాల్లొనేలా విశేష స్పందన లభించింది.
ఈ సందర్భంగా వ్యక్తులు మాట్లాడుతూ. ఇది ఒక కొండ లేదా పర్వతం చుట్టూ ప్రదక్షిణ చేయడంమే గిరి ప్రదక్షిణ అన్నారు.. ఈ కార్యక్రమంను హిందూ, బౌద్ధ, జైన మతాలలో పవిత్రమైనదిగా భావించబడుతుందిని వివరించారు.
గిరి ప్రదక్షిణ చేయడం వల్ల ఉపయోగాలును తెలిపారు. ఆధ్యాత్మిక శక్తి పెరుగుదల, మనస్సు శుద్ధి ,శారీరక ఆరోగ్యం, పాపాల పరిహారం, ఇంట్లో శాంతి, సౌభాగ్యం నెలకొంటాయన్నారు.
కుందుర్పమ్మ దేవత గిరి ప్రదక్షిణపై వివరించారు.
కుందుర్పిలో ఇప్పటికే నాలుగు సారి గిరి ప్రదక్షిణ జరిగినదని ప్రస్తుతం. ఐదవ గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. ప్రతి పౌర్ణమి సందర్భంగా ఈ కార్యక్రమం జరుగుతుంది. మన గ్రామంలోని అనేక దేవతలకు పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భక్తులు భక్తిశ్రద్ధలతో నియమ నిష్టితో పాల్గొనడం విశేషం. అనంతరం భక్తులుకు తీర్ధ ప్రసాదం అందించారు, అనంతరం కుందుర్పి వాసి,మల్లా ,గోవింద నాయుడు ఆర్ధిక సౌజన్యంతో అన్నసంతర్పణ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో భక్తులు ,మహిళలు, యువకులు, విరివిగా గ్రామస్తులు పాల్గొన్నారు.

# పినరాయి విజయన్ పై ఈడి దాడులు అన్యాయాం




**జనసముద్రం న్యూస్,విశాఖపట్నం, మే 29**
ఆదర్శ పార్టీ, పేదరికం నిర్మూలన ప్రభుత్వం, అన్యాయంపై గొంతెత్తి పోరాడిన సి పి ఐ (ఎం) కేరళ మాజీ సీఎం ఇళ్లపై ఇడి దాడులకు వ్యతిరేకంగా గాజువాక లో సిపిఐ(ఎం) నిరసన కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ఇళ్లపై బుధవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దాడులు నిర్వహించింది. ఈ దాడులకు వ్యతిరేకంగా గురువారం గాజువాకలో సిపిఐ(ఎం) నేతలు, కార్యకర్తలు నిరసన చేశారు..
ఈ సందర్భంగా సీపీఎం గాజువాక కార్యదర్శి ఎం రాంబాబు మాట్లాడుతూ ప్రతిపక్ష నేతలకు వ్యతిరేకంగా ఇడి, సిబిఐ దర్యాప్తు సంస్థలను ఆర్ఎస్ఎస్, బిజెపిలు ఉపయోగిస్తున్నాయి రాంబాబు ఆరోపించారు. హడావిడిగా సోదాలు నిర్వహించిన ఇడి అధికారులకు విజయన్ ఇళ్లలో ఒక్క పత్రం కూడా లభించలేదు. ఈ విషయాన్ని ఇడినే స్వయంగా ప్రకటించింది. పినరయ్ విజయన్ ఇళ్లపై ఇడి చేసిన దాడుల్ని తీవ్రంగా ఖండిస్తున్నాము అన్నారు వామపక్ష పార్టీలకు, అందునా సిపిఐ(ఎం)పై రాజకీయ కక్ష సాధించపు చర్యల్లో భాగంగానే ఈ ఇడి దాడులు జరిగాయి అని అన్నారు.
ఈ కార్యక్రమలో సీపీఎం నాయకులు లోకేష్, కిరీటం కుమార్, గొలగాని అప్పారావు త్రినాథ్ స్వామి లక్ష్మణ్ స్వామి రాము బంగారు నాయుడు నాగరాజు గణేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ ఆశయాలే మనకు మార్గదర్శకం.. క్లస్టర్ -10 మహానాడులో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు.





**జన సముద్ర న్యూస్ ఏలూరు జిల్లా మే 28 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ద్వారకాతిరుమలలోని వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన రెండవ రోజు క్లస్టర్10 మహానాడు కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరంఎమ్మెల్యేమాట్లాడుతూ…"పేదవాడి కళ్లలో ఆనందం చూడటమే లక్ష్యంగా ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ, నేడు కోట్లాది మంది తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిపోయింది.""ఎన్టీఆర్ ఆశయాలే తెలుగుదేశం పార్టీకి మార్గదర్శకం. ఆయన చూపిన బాటలో నడుస్తూ, పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది."
"పార్టీ కష్టకాలంలో కూడా అండగా నిలిచిన కార్యకర్తలే పార్టీకి అసలైన బలం. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరింత చురుకుగా పని చేయాలి."అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకై నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే మరియు నాయకులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సీనియర్ నాయకులను శాలువా కప్పి సన్మానించారు.క్లస్టర్-10 పరిధిలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు.
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నిక ఏదైనా గెలుపు మనదే- టిడిపిరాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్థి జగన్మోహన్ రాజు

- కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి టిడిపిరాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌చార్జి జగన్మోహన్ రాజు
- పేదల భూములు పేదలకే అందేలా కార్యచరణ
- శ్రీరామ ఎత్తిపోతల పథకానికి రూ.12 కోట్లు
- చెరువులో జాంబవంతుని విగ్రహానికి రూ.7 కోట్లు
- ఒంటిమిట్ట డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు చేస్తాం
- గ్రామస్థాయిలో నాయకత్వం బలోపేతం కావాలి
- పెత్తందారులకు భయపడాల్సిన అవసరం లేదు
- ఒంటిమిట్ట మహానాడులో అభివృద్ధి హామీలు, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం
- ఒంటిమిట్టలో మహానాడు విజయవంతం





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 28:**
"వచ్చే ఎన్నిక ఏదైనా గెలుపు తెలుగుదేశం పార్టీదే గెలుపు, కార్యకర్తలు సైనికుల్లా పని చేస్తే ప్రజల ఆశీస్సులతో మరింత భారీ విజయాన్ని సాధిస్తాం" అని రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌చార్జి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు. స్థానిక హరిత కళ్యాణ మండపంలో హైబ్రిడ్ మహానాడు విజయవంతమైంది.. గురువారం రెండో రోజు తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి ఎన్టీఆర్ చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన నివాళులర్పించారు.ఒంటిమిట్టలో నిర్వహించిన వర్చువల్ మహానాడు కార్యక్రమంలో మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.
ఈ సందర్భంగా చమర్తి జగన్మోహన్ రాజ్ మాట్లాడుతూ పేదలకు చెందిన భూములు నిజమైన పేదలకే చెందేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తామని తెలిపారు.
ఒంటిమిట్ట ప్రాంతంలో సాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు శ్రీరామ ఎత్తిపోతల పథకానికి రూ.12 కోట్ల నిధులు కేటాయించినట్లు చెప్పారు. అలాగే ఒంటిమిట్ట చెరువులో జాంబవంతుని విగ్రహం ఏర్పాటుకు రూ.7 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.
ఒంటిమిట్ట అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి ప్రత్యేకంగా "ఒంటిమిట్ట డెవలప్‌మెంట్ అథారిటీ" ఏర్పాటు చేస్తామని జగన్మోహన్ రాజు హామీ ఇచ్చారు. కోదండరామాలయం అభివృద్ధితోనే ఒంటిమిట్ట అభివృద్ధి ముడిపడి ఉందని, ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఒంటిమిట్ట చెరువును ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి చేసి ప్రజలకు ఆకర్షణీయమైన విహార కేంద్రంగా మార్చనున్నట్లు తెలిపారు.
ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు టెక్స్టైల్ పార్కుతో పాటు ప్రత్యేక ఆర్థిక మండలులు కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఒంటిమిట్ట మండలంలో ఇప్పటికే రూ.10 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేసినట్లు గుర్తు చేశారు. ఒంటిమిట్ట అభివృద్ధి చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే సాధ్యమైందని, తెలుగుదేశం పార్టీ లేనిదే ఈ ప్రాంతానికి అభివృద్ధి లేదని జగన్మోహన్ రాజు స్పష్టం చేశారు. "మన బిడ్డల భవిష్యత్, గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం పార్టితోనే సాధ్యం" అని అన్నారు. గ్రామస్థాయిలో నాయకత్వం బలోపేతం కావాలని, ప్రతి గ్రామంలో పార్టీ శక్తివంతం కావాలని పిలుపునిచ్చారు. పెత్తందారులకు భయపడాల్సిన అవసరం లేదని, ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.
ఈ సందర్భంగా రాజంపేట అబ్జర్వ్ చిట్టిబాబు మాట్లాడుతూ ఒంటిమిట్టలో మహానాడును పెద్ద ఎత్తున నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా మహానాడును విజయవంతం చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని పంచాయతీలు, మండల పరిషత్ స్థానాలను కైవసం చేసుకునేలా పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు.
అనంతరం ఒంటిమిట్ట అబ్జర్వర్ నాయుడు మాట్లాడుతూ ఈ యుగానికి మహాపురుషుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగు జాతి చేసుకున్న ఎన్నో జన్మల సుకృతమే ఎన్టీఆర్ రూపంలో కలిగిందన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేత ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లి మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో గజ్జల నరసింహారెడ్డి, ఈశ్వరయ్య, కొత్తపల్లిబొబ్బిలి రాయుడు, జడ్పిటిసిముద్దుకృష్ణారెడ్డి, ఎస్.వి. రమణ, చింతరాజుపల్లె రమణ, లాయర్ రామదాసు, బిల్లా లక్ష్మీనరసయ్య, శ్రీనివాసరాజు, ఆదినారాయణ, బి.వి. రమణ, ఆలూరి వెంకటసుబ్బయ్య, చింతగింజల సుబ్రహ్మణ్యం, సాలా బాద్ బుజ్జి, ఎం.వి. రమణ, రామసుబ్బారెడ్డి, వీరాంజనేయరెడ్డి, శివారెడ్డి, గజ్జల శ్రీనివాస్ రెడ్డి, చంద్రపాల్, బాలమునయ్య, చంద్ర, శివశంకర్, నరేష్, కే. సుబ్బరాయుడు, కే. వెంకటరమణ, డి.వి. సుబ్బయ్య, భాస్కర్, రాజేష్, మధు, చెన్నయ్య, శ్రీను, వెంకట సుబ్బారెడ్డి, సాఫీ నాగేంద్ర, మౌలాలి, దిలీప్, వెంకటయ్య, రాజగోపాల్ రెడ్డి, వెంకటరమణ యాదవ్, ఎల్ల యాదవ్, బొడిచర్ల శ్రీనివాసులు, ప్రసాదు శ్రీనివాసులు, శేషయ్య, ఎంపీ కృష్ణమూర్తి, ఎం.వి. రమణ చిన్న రాజా, కదిరయ్య, సతీష్, వెంకటసుబ్బయ్య, ఆదినారాయణ, వెంకటేష్, రాజగోపాల్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, నరసింహులు, శివ వెంకట్ రెడ్డి, రాజారెడ్డి, నాగరాజ, నరసింహ వెంకటసుబ్బయ్య, గఫూర్, రవిశంకర్, శివశంకర్, రాజశేఖర్ యాదవ్, సురేష్ రాజు, జగన్మోహన్ రాజు, చౌడయ్య, లక్ష్మిరెడ్డి, మల్లికార్జున, శంకర రాజా, నామాల వెంకటయ్య , పిచ్చయ్య, రమణ, సుబ్బరాయుడు, ముని చంద్రమౌళి, భద్ర సుబ్బయ్య, ఎల్లయ్య యాదవ్, కట్టా సుబ్బరాయుడు, రామసుబ్బయ్య, శ్రీనివాసులు, మద్దిలేటి, వేణుగోపాల్ రెడ్డి, మాధవయ్య, లక్ష్మీ రెడ్డి, శేఖర్ రెడ్డి, వెంకట్రామరాజు, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్టలో ఘనంగా బక్రీద్ పండుగ

## ముస్లిం సోదరుల భక్తిశ్రద్ధల మధ్య ఈదుజ్జహ వేడుకలు పటిష్ట బందోబస్తు నిర్వహించిన పోలీసులు



**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ మే 28:**
ఒంటిమిట్ట, గురువారం: బక్రీద్ పండుగ సందర్భంగా ఒంటిమిట్ట మండలంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతోప్రత్యేక ప్రార్థనలు ఘనంగా నిర్వహించారు. ఒంటిమిట్ట మెయిన్ ఈద్గా, మలకాటుపల్లి మద్రాసా, రాచుపల్లి, మంటపంపల్లి, సీతాపురం, నరసన్నగారిపల్లి తదితర గ్రామాలలోని ఈద్గాల వద్ద ఈదుజ్జహ ప్రత్యేక నమాజులు శాంతియుత వాతావరణంలో జరిగాయి.
మలకాటుపల్లి మద్రాసాలో ఉదయం 6.30 గంటలకు ప్రార్థనలు ప్రారంభమవగా, ఒంటిమిట్ట ప్రధాన ఈద్గా వద్ద ఉదయం 8.30 గంటలకు ప్రత్యేక నమాజులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమామ్ బక్రీద్ పండుగ ప్రాముఖ్యతను, కుర్బానీ యొక్క పవిత్రతను విశదీకరిస్తూ ముస్లింలకు ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు.
ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు, యువకులు, పెద్దలు కొత్త దుస్తుల్లో ఈద్గా ప్రాంగణాలకు భారీ సంఖ్యలో హాజరై పండుగ సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు.



ఎటువంటిఅవాంఛనీయసంఘటనలుచోటుచేసుకోకుండా స్థానిక ఎస్సై శ్రీనివాసులు పోలీసు సిబ్బందితో కలిసి పటిష్ట బందోబస్తు నిర్వహించారు.
మలకాటుపల్లి మద్రాసా వద్ద నిర్వాహకులు ఖ్వారీ అబ్దుల్ సుభాన్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. అలాగే ఒంటిమిట్ట పెద్ద మజీదు ముత్తవల్లి షేక్ హబీబ్, డీలర్ మస్తాన్, తాజుద్దీన్, హోటల్ సత్తార్, డాక్టర్ షేక్, జిలాని బాషా, జాకీర్ హుస్సేన్, అమానుల్లా, అజ్మతుల్లా, చాంద్ బాషా, కరీముల్లా, ముస్తఫా, పిరుల్ల తదితర ప్రముఖులతో పాటు పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.
మొత్తంగా ఒంటిమిట్ట మండల వ్యాప్తంగా బక్రీద్ పండుగ ఆధ్యాత్మిక వాతావరణంలో, సోదరభావంతో ఘనంగా జరిగింది.

# ఎన్టీఆర్ కు ఘన నివాళులు అర్పించిన నవులూరి శివారెడ్డి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, రెంటచింతల, మే 28;**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, బడుగు, బలహీన వర్గాల పెన్నిధి నందమూరి తారకరామారావు అని మాజీ జై భారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి పునరుద్ఘాటించారు.
ఈ సందర్భంగా ఆయన ఎన్టీఆర్ కు ఘన నివాళులు అర్పిస్తున్నట్లు తెలియజేశారు.





**నవులూరి శివారెడ్డి,**
**మాజీ జై భారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి.**

H.O. Mobile : 9494184136
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం,మే,29,2026

# రుతు పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా విజయపురి సౌత్ ఆసుపత్రిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం


**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మే 28**


రుతు పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా సి.హెచ్.సి విజయపురి సౌత్ ఆసుపత్రిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో ఆసుపత్రికి వచ్చిన రోగులు, మహిళలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రైనకాలజిస్టు డా. దత్త రుతుక్రమం మరియు రుతు పరిశుభ్రత గురించి విపులంగా వివరణ చేశారు. నెలసరి సాధారణంగా ఏ వయస్సు నుంచే ప్రారంభమవుతుందో, ఆ సమయంలో బాలికలు తీసుకోవలసిన జాగ్రత్తలు, పరిశుభ్రత పాటించే సరైన విధానం, వివాహిత మహిళలు అనుసరించవల్సిన ఆరోగ్య సూచనలు వంటి అంశాలను క్లుప్తంగా కాని స్పష్టంగా వివరించారు. ప్రత్యేకంగా రుతుక్రమ సమయంలో శరీర పరిశుభ్రత పాటించడం, పీలికలు, నిల్వచేసే వస్తువుల పరిశుభ్రత మరియు పర్యాయ ఉత్పత్తుల (ఇత్తడి వంటివి) వినియోగంపై ముఖ్యంగా సూచనలు చేశారు.

ఇటతో పాటు సమాజంలో ఎక్కువగా కనిపిస్తున్న




రక్తపోటు మరియు మధుమేహం వంటి వ్యాధులపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. సరైన ఆహారపు అలవాట్లు, జీవనశైలి మార్పులు, నియమిత వైద్య పరీక్షల అవసరం మరియు మందుల సముచిత వినియోగం గురించి సూచనలు ఇచ్చారు.

కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది, స్టాఫ్ నర్సులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. హాజరైన ప్రజలు కార్యక్రమాన్ని అభినందించారు మరియు విలువైన సమాచారం అందడంతో సంతృప్తి వ్యక్తం చేశారు.

అదే సందర్భంగా సి హెచ్ సి విజయపురి సౌత్ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు మరియు సిజేరియన్‌సెక్షన్లువిజయవంతంగానిర్వహింపబడుతున్నాయని తెలియజేశారు. స్థానిక గ్రామాల ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా ఇక్కడే వివిధ రకాల ప్రసవ సేవలు పొందవచ్చని ఆశ్వాసం ఇచ్చారు.

డా. మహేష్ ప్రజలకు చాలాకాలంగా అందే ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అనంతగిరి మండలంలో రెండో రోజు మహానాడు విజయవంతం

## అధిక సంఖ్యలో పాల్గొన్న తెలుగు మహిళలు పసుపు శ్రేణుల్లో ఉత్సాహం

**జనసముద్రం న్యూస్ :అనంతగిరి మే :29**

అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమం రెండో రోజు ఘనంగా, విజయవంతంగా ముగిసింది. మండల కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలుగు మహిళలు, పసుపు శ్రేణులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఉదయం నుంచే పార్టీ శ్రేణులు ఉత్సాహంగా తరలివచ్చి మహానాడు ప్రాంగణాన్ని సందడిగా మార్చారు.

ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారకరామారావు గారి జయంతిని ఘనంగా నిర్వహించారు. అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి పాంగి రాధిక, నియోజకవర్గ సీనియర్ నాయకురాలు బూర్జ లక్ష్మి ఆధ్వర్యంలో మహిళా నాయకులు కలిసి కేక్ కటింగ్ చేశారు. అనంతరం "అన్న ఎన్టీఆర్ అమరావతి", "నందమూరి తారకరామారావు జై", "తెలుగుదేశం పార్టీ జై" అంటూ నినాదాలు చేస్తూ కార్యక్రమ ప్రాంగణాన్ని హోరెత్తించారు.

పార్టీ స్థాపన నుంచి ఎన్టీఆర్ చేసిన సేవలను గుర్తు







చేసుకుంటూ నాయకులు మాట్లాడారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం, తెలుగు ప్రజల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువత కూడా ఎన్టీఆర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజసేవలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

మహానాడు కార్యక్రమంలో తెలుగు మహిళల భాగస్వామ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పసుపు కండువాలు ధరించి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పార్టీ పట్ల తమ అభిమానం చాటుకున్నారు. గ్రామ గ్రామాల నుంచి మహిళలు, యువతులు స్వచ్ఛందంగా హాజరై కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చారు. కార్యక్రమ ప్రాంగణం మొత్తం పసుపు జెండాలు, ఫ్లెక్సీలు, నినాదాలతో కళకళలాడింది.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, మండల నాయకులు, సీనియర్ నాయకులు, పంచాయతీ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువ నాయకులు మరియు తెలుగుదేశం పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త సమష్టిగా పనిచేయాలని నాయకులు సూచించారు.

రెండోరోజుమహానాడు కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపించింది. అనంతగిరి మండలంలో తెలుగుదేశం పార్టీ మరింత బలపడేందుకు ఈ మహానాడు దోహదపడుతుందని నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ముస్తాబాదలో అంబరాన్నంటిన ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**- ఘనంగా నివాళులర్పించిన గ్రామ తెలుగుదేశం పార్టీ శ్రేణులు**
**- ఉపాధిహామీ కార్మికులకు చల్లని మజ్జిగ, మిఠాయిల పంపిణీ**



**గన్నవరం నియోజవర్గం ముస్తాబాద, మే 28: జనసముద్రం ప్రతినిధి సురేష్**

తెలుగు ప్రజల గుండెల్లో ఆరాధ్య దైవంగా నిలిచిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను ముస్తాబాద గ్రామ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో గురువారం అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పండుగ వాతావరణం నడుమ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, ఎన్టీఆర్ అభిమానులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

**విగ్రహానికి ఘన నివాళి ఎన్టీఆర్ అమరహే నినాదాలు:**

కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రధాన కూడలిలో ఉన్న స్థానిక ఎన్టీఆర్ విగ్రహాన్ని పూలమాలలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అనంతరం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు విగ్రహానికి పూలమాలలు వేసి చేతులెత్తి మొక్కుతూ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా "ఎన్టీఆర్ అమరహే.. జోహార్ ఎన్టీఆర్" అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలతో ముస్తాబాద పురవీధులు మారుమోగాయి.

**పేదల పక్షపాతి ఎన్టీఆర్ నాయకుల కొనియాడారు:**

ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ.. తెలుగు జాతికి ఒక గుర్తింపును, ఆత్మగౌరవాన్ని తెచ్చిన మహానాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. 2 కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పక్కా గృహాల వంటి విప్లవాత్మక పథకాలతో పేదవాడి ఆకలి తీర్చిన ఘనత ఆయనకే దక్కుతుందని గుర్తుచేశారు. ఆయన ఆశయ సాధన కోసం, తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

**కార్మికులకు మజ్జిగ పంపిణీ, మిఠాయిల తినిపింపు:**

ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని కేవలం వేడుకలకే పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రస్తుతం ఎండలు మండిపోతున్న నేపథ్యంలో.. గ్రామంలో ఉపాధిహామీ పనులకు వెళ్తున్న పేద కార్మికుల రక్షణ కోసం ప్రత్యేకంగా చల్లటి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. నాయకులు స్వయంగా కార్మికుల వద్దకు వెళ్లి మజ్జిగ గ్లాసులను అందజేశారు. అనంతరం గ్రామ ప్రజలందరికీ, కార్మికులకు మిఠాయిలు తినిపించి జయంతి శుభాకాంక్షలు పంచుకున్నారు. పార్టీ తరపున ఇలాంటి సేవా కార్యక్రమం చేపట్టడం పట్ల ఉపాధిహామీ కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.

**భారీగా తరలివచ్చిన నాయకులు:**



ఈ సేవా మరియు నివాళి కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాలడుగు మల్లిఖార్జునరావు, పిన్నిబోయిన వెంకటేశ్వరమ్మ, కడియాల రాజా, కొసరాజు సాయిరామ్, పాలడుగు రత్నారావు, కూరేటి శ్రీనివాస్, చోడవరపు వెంకటేశ్వరరావు, కోనేరు రమామణి, పాటిబండ్ల కిరణ్, గరిమెళ్ళ రామారావు, కడియాల కోటయ్య, గరిమెళ్ళ పూర్ణ, బొబ్బా సాయికృష్ణ, గరిమెళ్ళ రాజా, కలపర్తి అనిల్, సోలా శివాజీ, రాయనపాటి త్రినేత్ర, చట్టు నాగమణి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, యువత, ఎన్టీఆర్ అభిమానులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రామాటాకీస్ హాల్ లో జరిగిన డిజిటల్ మహానాడు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 28;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని రామాటాకీస్ హాల్ నందు రెండవ రోజు (గురువారం) డిజిటల్ మహానాడు కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో 25వ వార్డు టీడీపీ సీనియర్ నాయకులు, 25వ వార్డు ఇంచార్జి - దొడ్డా.చందు, అభిమానులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ కూలి గుండెపోటుతో మృతి






**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 28:**

ఒంటిమిట్ట మండలం రాజు గుడి పల్లె గ్రామానికి చెందిన పాలకొండు వెంకటసుబ్బమ్మ (60) ఉపాధి హామీ కిందకాలువ పూడిక పని చేస్తుండగా గురువారం గుండెపోటుతో మృతి చెందింది. ఈమె భర్త మృతి చెందాడు ఒక కుమారుడు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఉపాధి హామీ ఎపిఓ శివశంకర్ రెడ్డి సిబ్బంది ఆ గ్రామానికి వెళ్లి నివాళులర్పించారు

# ఎన్టీఆర్ జయంతి సందర్భంగా 500 మందికి అన్నదానం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, మే 28;**

మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు కారంపూడి టూ టౌన్ సెంటర్ (ఎన్టీఆర్ బీసీ కాలనీ) లో ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా కారంపూడి టౌన్ మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ ఆధ్వర్యంలో 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించటం జరిగింది.

ఈ సందర్భంగా కాలనీలోని ఐదుగురు టీడీపీ సీనియర్ నాయకులను శాలువాలతో సన్మానించారు.



# ఎల్కతుర్తిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు : ఎస్సై నరసింహారావు

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తిపై కేసు నమోదు



**ఎల్కతుర్తి, మే 28 (జనసముద్రం)**

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో గురువారం సాయంత్రం పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఎల్కతుర్తి ఎస్ఐ నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడుపుతున్న ఒక వ్యక్తిని పోలీసులు గుర్తించి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా ఉంటాయని తెలిపారు. ప్రజలు తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టకుండా ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసులు నిరంతరం ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎడ్కానిస్టేబుళ్లు విటల్, భాస్కర్ రెడ్డి, రాజు, ఆఖిల్ తదితరులు పాల్గొన్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram